వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
గురువారం15, డిసెంబర్, 2022 16 పేజీలు



## ఓటరు దరఖాస్తు డిజిటలైజేను వెంటనే పూర్తి చేయాలి



ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ 16లో..

# ముంచుకొస్తున్న ముహూర్తం



- ఇంకా మినీజాతరకు 46 రోజులే మిగిలి ఉన్నది
- ప్రభుత్వ ఆదేశాలతో కదిలిన అధికారులు
- దేశవిదేశాల నుండి తరలివస్తున్న భక్తజనం
- సమస్యల పరిష్కారం దిశగా అడుగులు
- నేడు మేడారంలో మినీజాతరపై సమీక్ష



తాడ్వాయి, ప్రభాతవార్త :

భక్తకోటికి కొంగుబంగారంగా విరాజిల్లుతున్న మేడారం మినీ జాతరకు వేలాదిమంది భక్తులు తరలివస్తున్నారు. బుధ, గురువారాలు లక్షలకు పైగా తరలివచ్చి జంపన్నవాగులో పుణ్యస్నానాలు ఆచరించారు. మినీజాతర నిర్వహణ వచ్చే ఏడాది ఫిబ్రవరి 1,2,3,4 తేదీలలో ఉంటుందని పూజారులు వెల్లడించారు. అయినప్పటికి ఆయా శాఖల అధికారులు ఆ ఊసెత్తకపోవడం నిర్లక్ష్యదోరణిని అవలంభించారు.

8 లో..

## ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు..

# ఎంసెట్ శిక్షణ

### ఇంటర్ బోర్డు ఉత్తర్వులు జారీ

16లో...



ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్:

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఎక్కువ శాతం మంది పేద విద్యార్థులు చదువుకుం టున్నారు. ప్రైవేట్ కళాశాలల్లో చేరి ఫీజులు చెల్లించే ఆర్థిక స్థోమత లేక ప్రభుత్వ కళాశాలల పట్ల మొగ్గు చూపుతారు. ఇంటర్ బోర్డు కూడా ప్రతి ఏటా వినూత్న పద్దతుల అమలుకు శ్రీకారం చుడుతూ విద్యార్థుల సంక్షేమానికి చర్యలు తీసుకుంటుంది. ప్రభుత్వ కళాశాలలను బలోపేతం చేయడంలో భాగంగా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేస్తుంది. ప్రతి ఏటా కొన్ని కొత్త కోర్సులను కూడా ప్రవేశపెడుతుంది. ప్రధానంగా వృత్తి విద్యా కోర్సులకు అధిక ప్రాధాన్యత ఇసు_న్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో ఇంటర్ బోర్డు మరో అడుగు ముందుకేసి 2022-23 విద్యా సంవత్సరంలో ఇంటర్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న సైన్స్ విద్యార్థులకు



ఎంసెట్‌లో ఉచిత శిక్షణ ఇచ్చేందుకు ఉత్తర్వులు జారీ చేసింది. మూడు రోజుల క్రితం ఉత్తర్వులు జారీ చేయడంతో సైన్స్ విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెగ్యులర్ తరగతుల

## బ్రిడ్జి నిర్మాణపనులను త్వరితగతిన పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ శశాంక



16లో..

గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:

ఓవర్ బ్రిడ్జినిర్మాణ పనులను వేగవంతం చేస్తు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకరావాలని జిల్లా కలెక్టర్ శశాంక ఆదేశించారు. మండల పరిధి బుద్దారం వద్ద రైల్వే క్రాసింగ్‌పై నిర్మిస్తున్న ఓవర్‌బ్రిడ్జి నిర్మాణ పనులను బుధవారం కలెక్టర్ స ందర్శించి పనులను, పూరర్తి అయిన పిల్లర్ల వర్కును పరిశీలించారు.

## ప్రభుత్వ లక్ష్యాల సాధనకు

# బ్యాంకర్లు కృషి చేయాలి



16లో..

### స్వశక్తి రుణాల రికవరిపై దృష్టి సారించాలి

### బ్యాంకర్ల సమావేశంలో కలెక్టర్

భూపాలపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్రభుత్వం నిర్ధేశించుకున్న లక్ష్యాల సాధనలో భాగంగా సంబందిత వర్గాలకు సకాలంలో రుణాలు అందజేసే విధంగా బ్యాంకర్లు కృషి చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అన్నారు.

## విద్యార్థుల్లో నూతన

# సృజనాత్మకతలను వెలికితీయాలి




16లో..

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

విద్యార్థుల్లో నూతన సృజనాత్మకతలను వెలికితీయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. బుధవారం జనగామ పట్టణంలోని సాన్‌మారియా హైస్కూల్‌లో జిల్లాస్థాయి సైన్స్ వైజ్ఞానిక ప్రదర్శన అదనపు కలెక్టర్ ప్రఫుల్‌దేశాయ్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.

# మణుగూరుకు పాలిటెక్నిక్ కళాశాల

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**



*మణుగూరు, ప్రభాతవార్త, డిసెంబర్14:* పినపాక నియోజకవర్గం మణుగూరు మండలంలో ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేసినట్లు పినపాక ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు తెలిపారు. ఆయన బుధవారం "ప్రభాతవార్త"తో మాట్లాడారు. నూతన పాలిటెక్నిక్ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలోని విద్యార్థులు పాలిటెక్నిక్ విద్య అభ్యసించేందుకు సుదూర ప్రాంతాలకు వెళ్తున్నారని దీనితో పాలిటెక్నిక్ విద్య అభ్యసించే విద్యార్థులకు దూర భారం తగ్గనున్నదని ఆయన తెలిపారు.

# ఓటర్ దరఖాస్తుల డిజిటలైజను వెంటనే పూర్తి చేయాలి

**-ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**




*భద్రాచలం ప్రభాతవార్త:* ఓటర్ దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాదు నుండి ప్రధాని ఎన్నికల అధికారి వికాస్ రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్, ఐటిడిఏ ప్రాజెక్టు అధికారులతో ఓటర్ నమోదు సవరణలకు సంబంధించిన ఫాం 6, 7, 8 ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పన పై వీడియో సమావేశం ద్వారా సమీక్షించగా ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి కాన్ఫరెన్స్ హాల్ నుండి ఈ వీడియో సమావేశంలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటల్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి జిల్లాలో నూతన ఓటర్ నమోదు ఓటర్ జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26లోపు పరిశీలించి డిస్పోస్ చేయాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఉపాధి దృష్ట్యా కొంతమంది పట్టణాలలో జీవిస్తున్నప్పటికీ గ్రామాల్లో వారికి ఓటు హక్కు ఉంటుందని రెండు ప్రాంతాల్లో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలు పరిశీలించి అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈఆర్ఓలు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో వచ్చే సంవత్సరం సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని అధిక సంఖ్యలో ఓటర్ నమోదు ప్రక్రియ జరిగే అవకాశం ఉందని ప్రస్తుతం పకడ్బందీగా ఓటర్ జాబితా సిద్ధం చేస్తే ఎన్నికల సమయంలో ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. జిల్లాలో ఉన్న జనాభాకు ఓటర్ల నిష్పత్తి ఓటర్లలో జెండర్ నిష్పత్తి ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు మేరకు ఉండే విధంగా కృషి చేయాలని సూచించారు. ఓటర్ నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్లు సెక్స్ వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని వారందరి పేరు ఓటర్ జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులందరికీ ఓటు హక్కు కల్పించి పోలింగ్ కేంద్రాల వారిగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా వంద సంవత్సరాలు నిండిన ఓటర్ల సంఖ్య 6, 149 ఉందని క్షేత్రస్థాయిలో సదరు వివరాలను మరోసారి ధ్రువీకరించాలని సూచించారు. ఓటర్ జాబితా పగడ్బందీగా రూపొందించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్లను ఆదేశించారు. ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు మాట్లాడుతూ.. ఓటర్ జాబితాకు సంబంధించన ప్రతి అంశం ఆదివాసీ గిరిజన గ్రామాలలోని 18 సంవత్సరము నిండిన ప్రతి ఒక్కరికి ఓటర్ జాబితాలో పేర్లు నమోదు చేసుకునే విధంగా సంబంధిత అధికారులకు తెలియజేశారని, ఎటువంటి తప్పులు లేకుండా ఓటర్ జాబితా సమయానికికూలంగా పొందుపరిచేలా ప్రత్యేక చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన అన్నారు.

# ఏజెన్సీ ప్రాంత ప్రజలకు వైద్య సౌకర్యం అందాలి

**- టీవివిపిలో ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించిన కలెక్టర్**

**- ఆధునీకరించిన భవనాలను ప్రారంభించిన ఎమ్మెల్యే**

**- ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రికి కొత్త శోభ**



*ఇల్లెందు, ప్రభాతవార్త :* ఇల్లెందు నియోజకవర్గంలోని ఏజెన్సీ ప్రాంత గిరిజనులు, పేదలకు ప్రభుత్వ వైద్యం అందాలని భద్రాద్రి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని తెలంగాణ వైద్య విధాన పరిషత్‌లోకి తీసుకెళ్లడంతో ఉన్న ఆస్పత్రి భవనాలను ఆధునీకరణ చేపట్టారు. ఈ సందర్భంగా బుధవారం ఆధునీకరించిన భవనాలను ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ప్రారంభించారు. అనంతరం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఆపరేషన్ థియేటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ కొత్త ఆస్పత్రిని ఏర్పాటు చేసుకున్నట్లుగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. తక్కువ కాలంలో ఎక్కువ ఏర్పాట్లు చేసి పనులు పూర్తి చేయించిన వైద్య సిబ్బందిని అభినందించారు. గతంలో ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిలో ఇద్దరు మాత్రమే ఎంబీబీఎస్ వైద్యులు ఉండేవారని, వారిలో ఒకరు సెలవు పెడితే మరొకరు చూడటం కష్టంగా మారేదని, ఇప్పుడు వారికి తోడు మరో ఇద్దరు ఎంబీబీఎస్ వైద్యులతో పాటు ఏడుగురు ప్రత్యేక వైద్య నిపుణులు వచ్చారని తెలిపారు. ఎమ్మెల్యే సీడీపీ నిధులు రూ.35 లక్షలు కేటాయించడంతో ఆస్పత్రి ఆధునీకరణ సాధ్యమైందని అన్నారు. ఇప్పుడున్న ఓపీ పెరిగాలని, వైద్యులు చేసే వైద్య సేవలతోనే ఎక్కువ మంది రోగులు ప్రవేటు వైద్యశాలల్ని వదిలి ప్రభుత్వ ఆస్పత్రి వైపు వస్తారని అన్నారు. ఇల్లెందు పట్టణానికి మరో రెండు బస్తీ దావఖానాలు వచ్చాయని, జనవరి మొదటి తేదీ లోపు ప్రారంభించే అవకాశం ఉందన్నారు.

**ఆస్పత్రిని తీర్చిదిద్దాలన్న లక్ష్యం నెరవేరింది : ఎమ్మెల్యే**

ఇల్లెందు ప్రభుత్వ ఆస్పత్రిని తీర్చి దిద్దాలన్న లక్ష్యం నెరవేరిందని ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ అన్నారు. మూడు జిల్లాలకు కేంద్ర బింధువుగా ఉన్న ఇల్లెందులో సరైన వైద్య సేవలు లేక ప్రజలు ఇబ్బందులు పడేవారని అన్నారు. దీనితో కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ లాంటి పట్టణాలకు వెళ్లాల్సిన పరిస్థితి వచ్చేదని తెలిపారు. గైనకాలజిస్టు లేక ఇబ్బంది పడ్డారని, వైద్య విధాన పరిషత్‌లోకి ఇల్లెందు, గార్ల వైద్యశాలలు వెళ్లాయని తెలిపారు. మొదట్లో కొంత ఇబ్బంది ఉంటుందని, ఇప్పుడు సరిపడ వైద్య సిబ్బందితో పాటు, ఏడుగురు ప్రత్యేక వైద్య నిపుణులు కూడా వచ్చారని అన్నారు. ప్రభుత్వ వైద్యశాలలో ప్రసవాలు పెరిగేలా వైద్యులు కృషి చేయాలన్నారు. నియోజకవర్గానికి రూ.24 కోట్లు సీసీ రోడ్ల కోసం వచ్చాయని, వాటిలో టేకులపల్లికి రూ.5 కోట్లు, ఇల్లెందుకు రూ.5 కోట్లు కేటాయించారని, ఇల్లెందు వాటిలో కొంత నిధులు మళ్లించి ఆస్పత్రికి రూ.50 లక్షలు కేటాయించేందుకు కలెక్టర్ అనుమతివ్వాలని కోరారు. ఇప్పుడున్న 30 పడకలను 100 పడకలుగా మార్చేందుకు కృషి చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. త్వరలోనే ఇల్లెందు బస్‌డిపో కూడా ప్రారంభించుకోబోతున్నామని ఎమ్మెల్యే ప్రకటించారు. ఉన్న వైద్య సిబ్బంది మొత్తం ఆస్పత్రి ఆవరణను పచ్చదనంతో నింపాలని తెలిపారు. జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య మాట్లాడుతూ పదేళ్ల క్రితం చూస్తే ఇప్పుడు చూస్తే ఆస్పత్రి రూపు మారిందని, అంకితభావంతో వైద్యులు పనిచేస్తారన్న నమ్మకం కలిగిందన్నారు. కార్యక్రమానికి డీసీఎస్ డాక్టర్ గుగులోత్ రవిబాబు, అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, కమీషనర్ అంకుషావలి, తహసిల్దార్ కృష్ణవేణి, వైద్య సిబ్బంది, నూతనంగా విధుల్లో చేరిన వైద్యులు పాల్గొన్నారు.

# ప్రతిభ చూపిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం

*బూర్గంపహాడ్ ప్రభాతవార్త:*



బూర్గంపహాడ్ మండల కేంద్రంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు మహనీయుల జయంతి దశమి పర్వదిన మహోత్సవములు సంస్థ నిర్వాహకులు కే.వి.రమణ ఆధ్వర్యంలో డాక్టర్ భీమ్‌రావు రాంజీ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన పోటీలకు బుధవారం బహుమతులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు కే.వీ.రమణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ హిందూ కోడ్ బిల్లు ఆధారంగా మహిళలకు అన్ని రకాల హక్కులు ఉదాహరణకు ఆస్తి హక్కు, సమానత్వ హక్కు, కార్మిక హక్కు, పునర్వివాహ హక్కులు, అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా స్త్రీలకు సమాన హక్కులు లభించాయని తెలియజేశారు. అంబేద్కర్ స్త్రీజనోద్ధారకుడు అని, అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాడి, 80 వేల పుస్తకాలు చదివి విషయాలన్నింటినీ గుర్తుపెట్టుకున్న మహామేధావి అని కొనియాడారు. అదేవిదంగా అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశముపై వ్యాసరచన పోటీ పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అంబేద్కర్ జీవిత చరిత్రకు సంబంధించిన పుస్తకాలను బహుమతులుగా అందించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు, బీఎస్పీ నాయకులు కే.వీ.రమణ, కళాశాల ఇన్చార్జి నాగేశ్వరరావు, అధ్యాపకులు గుడాల శ్రీనివాసరావు, నరేష్‌కుమార్, సత్యేంద్రకుమార్, సుమన్‌కుమార్, సామాజిక కార్యకర్త శ్రీనివాసచారి, బబ్బు రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# రామయ్య సేవలో గన్నవరం భువనేశ్వరి పీఠాధిపతులు శ్రీశ్రీకమలానందభారతి

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :*



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని గన్నవరం భువనేశ్వరి పీఠం పీఠాధిపతులు శ్రీశ్రీకమలానందభారతి దర్శించుకున్నారు. వీరికి దేవస్థాన అధికారులు, అర్చకులు దేవస్థాన మర్యాదలతో ఘనస్వాగతం పలికారు. అంతరాలయం చుట్టూ ప్రదక్షణ గావించి అంతరాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవస్థాన ప్రాంగణంలో అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మితాయారమ్మ వారి సన్నిదిలో దేవస్థాన అధికారులు శాలువా కప్పి ఘనంగా సత్కరించారు.

# పెండింగ్‌లో ఉన్న జీతాలు చెల్లించాలి

**-మిషన్‌భగీరథ కార్మికుల సమ్మె**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*




పర్ణశాల మిషన్ భగీరథ గ్రిడ్‌లో పనిచేస్తున్న కార్మికులకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని సీఐటీయూ నాయకురాలు కొర్సా చిలకమ్మ డిమాండ్ చేశారు. పెండింగ్ వేతనాలు చెల్లించాలని డిమాండ్‌తో మిషన్‌భగీరథలో పనిచేస్తున్న కార్మికులు సమ్మె బాటను పట్టారు. సమ్మె శిభిరాన్ని కొర్సా చిలకమ్మ సందర్శించి మాట్లాడుతూ .. నాలుగు నెలల పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని చెప్పి, ఒకనెల జీతమే కార్మికులకు చెల్లించారని, మరో మూడు నెలల జీతాలు చెల్లించకుండా మిషన్‌భగీరథ కాంట్రాక్టర్ కార్మికుల పొట్ట కొడుతున్నారని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. మిషన్‌భగీరథ కార్మికులు సాయిచంద్, శ్రీను, శివ, పవన్‌రెడ్డి, సురేష్, దాస్, తాము, మురళి, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దివ్యాంగుల దినోత్సవం




**చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
చెన్నారావుపేట మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మండల అభివృద్ధి అధికారి ప్రకాష్ మాట్లాడుతూ దివ్యాంగులు ఆత్మస్థైర్యంతో ముందుకు సాగాలని ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల విద్యాశాఖాధికారి రత్నమాల మాట్లాడుతూ దివ్యాంగులు ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అంగవైకల్యం ఉందని బాధ పడకూడదని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు రవి మాట్లాడుతూ దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐఈఆర్‌పిలు శ్రీనివాస్, రాజేష్, చెన్నారావుపేట ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ రవి, ఉప్పరపల్లి హెడ్‌మిస్ట్రెస్ ఫ్లోరెన్స్, సీఆర్‌పిలు, ఎంఆర్సీ సిబ్బంది, దివ్యాంగులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు మనోధైర్యం కల్పించాలి



**దుగ్గొండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
సమాజంలో దివ్యాంగులను చేరదీసి మనోధైర్యం కల్పించాలని మండల విద్యాశాఖాధికారి చదువుల సత్యనారాయణ, సర్పంచ్ తోకల మంజుల నర్సింహారెడ్డి అన్నారు. మండల కేంద్రం ఎంఆర్‌సి భవనం లో ప్రపంచ దివ్యాంగుల దినో త్సవం సందర్భంగా బుధవారం ఆటల పోటీలు నిర్వహించి గెలు పొందిన దివ్యాంగులకు బహుమ తులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివ్యాంగులను చిన్న చూపు చూడకుండా ఆత్మస్థయిర్యాన్ని పెంపొందించారు. కష్టపడి ఇష్టంతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తా యన్నారు ఫిజియోతెరఫిని సద్విని యోగం చేసుకోవాలన్నారు. ప్రధా నోపాధ్యాయుడు ప్రవీణ్‌కుమార్, సతీష్, ఫిజియో థెరఫిస్టు స్వాతి, ఐఇఆర్‌పిలు రవి, సంజీవ్, గీత, కృష్ణ పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీ రికార్డుల తనిఖీ



**దుగ్గొండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని చాలపబండ గ్రామ పంచాయతీ రికార్డులను ఆకస్మికంగా ఎంపిడివో కృష్ణప్రసాద్ బుదవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ రికార్డులను పూర్తి స్థాయిలో వ్రాయాలన్నారు. సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో ఇంటి, నల్లా పన్నులు వంద శాతం పూర్తి చేయాలన్నారు. గ్రామంలో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీజనల్ వ్యాదులపై అవగాహన కల్పించాలన్నారు. పల్లె ప్రకృతి వనం స్మశాన వాటికి డంపింగ్ యార్డుల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. తడిచెత్తా, పొడిచెత్తా ఎక్కడ పడితే అక్కడ వేయవద్దన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్రవంతిలు ఉన్నారు.

## బాలుడిని ఆశీర్వదించిన దొంతి




**నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని గొల్లపల్లి గ్రామానికి చెందిన పొన్నాల కర్ణాకర్ కుమారున్ని జన్మదిన వేడుకలలో నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ఆ బాలుడిని ఆశీర్వదించారు. వీరి వెంట పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షుడు పెంతల కొమురారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు



**చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ కుండె సీతరవి అనారోగ్యంతో మంగళవారం మృతిచెందగా విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ మండల కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, యువ నాయకుడు కంది కృష్ణాచైతన్య వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతుని ప్రార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో వారి వెంట నాయకులు పింగిలి లక్ష్మారెడ్డి, ఎండి.బాషు, ఆటో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో.. ఆగమైన అన్నదాత



**నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
బుదవారం సాయంత్రం నర్సంపేటలో డివిజన్‌లో అనుకోకుండా దంచికొట్టిన వర్షానికి అన్నదాతలు ఆగమయ్యారు. గత వారం పది రోజుల నుండి వరికోతలు ముమ్మరంగా సాగి కల్లాల వద్దనే వరి ధాన్యం కుప్పలు పోసిన రైతులు అష్టకష్టాలు పడ్డారు. ధాన్యం తడవకుండా పరదాలు కప్పేందుకు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. ఒక్కసారిగా ఈదురు గాలితో బీభత్సమైన వర్షం రావడంతో రైతులంతా ఆగమయ్యారు. దీంతో పాటు ప్రస్తుతం మిర్చి పంటలు పూత కాత దశలో ఉన్నందున వర్షానికి మిర్చితోటలు దెబ్బతినే ప్రమాదం ఉందని రైతులు వాపోతున్నారు.

# నేరాలు-దారుణాలు

## అనుమతి లేని వెంచర్‌ను పరిశీలించిన ఎంపిడివో



**నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని మహేశ్వరం గ్రామంలో అక్రమంగా వెలిసిన వెంచర్‌ను ఇంచార్జి ఎంపిడివో సునిల్‌రాజ్ బుదవారం పరిశీలించారు. నర్సంపేట, వరంగల్ ప్రధాన రహదారి మహేశ్వరంలో గతంలో మార్విక్ ఇండస్ట్రీ భవణాన్ని కూల్చివేసి బాలాజీ వెంచర్ పేరుతో 34 గుంటల భూమిలో 21 హౌజ్ ప్లాట్స్ వెంచర్ చేసి అనుమతి లేకుండానే విక్రయిస్తున్నారు. దీంతో ఎంపిడివో సంబందిత గ్రామ కార్యదర్శి కల్పనతో కలిసి పరిశీలించి గ్రామ పంచాయతీ అనుమతితో పాటు మీ సేవలో దరఖాస్తు చేసుకొని అన్ని రకాల అనుమతులు ఉంటేనే క్రయ విక్రయాలు కొనసాగించేందుకు అనుమతులు ఇస్తామని లేకుంటే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సంబందిత రియల్‌ఎస్టేట్ వ్యాపారులకు నోటీసులు అందజేశారు.

## 30వ రోజు కొనసాగుతున్న మహాఅన్నదానం



**నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
పట్టణంలో శ్రీధర్మశాస్త్ర అయ్యప్ప దేవాలయం ప్రాంగణం యందు సేవా చారిటబుల్ ట్రస్టు చైర్మన్ శింగిరికొండ మాధవశంకర్ గుప్తా ఆధ్వర్యంలో బుదవారం మండల పూజా మహోత్సవంలో భాగంగా అన్నదాతలుగా అబ్బు వెంకట్‌రెడ్డి శోభారాణి, రామలింగేశ్వర, ఈత పరపతి సంఘం, మొగుళ్లపల్లి నాగరాజు, సునీత, తాటికొండ కిరణ్‌కుమార్, లావణ్య, గంధం వీరభద్రయ్య, లక్ష్మి, రాహుల్‌వర్మ, లాస్య, గుమ్మడవెల్లి నవీన్ జ్యోతి కుమారుడు బానుతేజ పుట్టిన రోజు సందర్భంగా బీరం భాస్కర్‌రెడ్డి జ్యోతిలు పాల్గొనగా ఆయల చైర్మన్ చేతుల మీదుగా నూతన వస్త్రాలు బహూకరించి నైవేధ్యం శిరస్సు పై తీసుకురాగా స్వాములకు బిక్ష వడ్డించి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాదారపు చంద్రశేఖర్‌గుప్తా, శ్రీరాం ఈశ్వరయ్య, బాల్నె సర్వేశం శ్రీరాముల శంకరయ్య పాల్గొన్నారు.

## అజరలో ఉచిత వైద్యసేవలకు విశేష స్పందన

### -వారం రోజులుగా ఉచిత వైద్య సేవలు

**పోచమ్మమైదాన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్‌లోని ములుగు రోడ్ పరిధిలోని అజర హాస్పటల్స్‌లో వారం రోజుల పాటు నిర్వహించిన ఉచిత వైద్య సేవలకు విశేష స్పందన లభించింది. అజర హాస్పటల్స్ యూడవ వార్షికోత్సవం సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రజలకు ఆస్పత్రి యాజమాన్య ఉచిత వైద్య సేవలను అందించింది. ఈ నెల 8న ప్రారంభమైన ఉచిత వైద్య సేవలు బుధవారం వరకు వారం రోజుల పాటు కొనసాగాయి. ఓపి కన్సల్టేషన్‌తో పాటు ఉచితంగా పరీక్షలు కూడా నిర్వహించారు. ఈ సందర్భంగా అజర హాస్పటల్స్ చైర్మన్ డాక్టర్ ఎ. సుధాకర్, మేనేజింగ్ డైరెక్టర్‌లు మాట్లాడుతూ ఉచిత వైద్య సేవలకు తరలివచ్చిన ఉమ్మడి వరంగల్ జిల్ల ప్రజలకు, సహకరించిన వైద్యులకు, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. వైద్య శిభిరంలో పాల్గొన్న వారికి ఏవైనా వైద్యపరమైన సందేహాలు, సూచనల కోసం అవసరమైతే 0870-2959555, 0870-2950555, 9391009701 నెంబర్లని సంప్రదించవచ్చని తెలిపారు.

# పరకాల వార్త

# సివిల్ సప్లై హమాలీ రేట్లు పెంచాలి

**ఏఐటియుసి ఆధ్వర్యంలో సమ్మె**

పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త

పెంచిన సివిల్ సప్లై హమాలీ రేట్లు వెంటనే జీవో విడుదల చేసి అమలు చేయాలని సివిల్ హమాలీస్ యూనియన్ అధ్యక్షుడు జీ. సురేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తమ న్యాయమైన డిమాండ్‌లు నెరవేర్చాలని నిరవధిక సమ్మె చేస్తున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి రేట్లు పెంచుతారని కానీ ఇప్పుడు మూడు సంవత్సరాలు దాటిన పెంచలేదన్నారు. జనవరి 2022 నుంచి కొత్త రేట్లు అమలు కావాల్సి ఉన్నప్పటికి నేటికి జీవో విడుదల చేయకుండా సివిల్ సప్లై అధికారులు నిర్లక్ష్య వైఖరి అవలంభిస్తూ దాటవేస్తున్నారని ఆరోపించారు. గతంలో అధికారులకు చర్చలు జరిపి రేట్లు పెంచినప్పటికి పెంచిన రేట్లు ఇవ్వకుండా జీవో విడుదల చేయకుండా కాలయాపన చేయడం విచాకరమని అన్నారు. చర్యల పేరుతో అధికారులను ఎన్ని సార్లు




కలిసిన ఇస్తామని చెబుతూ సంవత్సరం గడుస్తున్నప్పటికి నేటికీ కూడా కొత్త రేట్లు ఇవ్వకపోడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. 2022 జనవరి నుండి పెంచిన హమాలీ రేట్లు పాత బకాయిలతో సహా వెంటనే ఇవ్వకపోతే నిరవధిక సమ్మెతో ప్రజలకు, స్కూలు విద్యార్థులకు అంగన్వాడీ సెంటర్లకు రేషన్ సరఫరాలో కలిగే ఇబ్బందులకు సివిల్ సప్లై అధికారులే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన పేర్కొన్నారు. రోజు రోజుకు నిత్యవసర సరుకులు ధరలు పెరుగుతుంటే పెరిగిన ధరలకు అనుగుణంగా హమాలీ కూలీ రేట్లు పెంచకపోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. తక్షణమే పెంచిన రేట్లు అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు చంద్రమౌళి, మచ్చ సందీప్; శంకర్, బిక్షపతి, మహేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## డ్రమ్ సీడర్ పద్ధతితో వరిలో అధిక దిగుబడులు

రాయపర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



డ్రమ్ సీడర్ పద్ధతితో వరిలో అధిక దిగుబడులు పొందవచ్చని వర్దన్నపేట వ్యవసాయ సహాయ సంచాలకులు సురేష్‌కుమార్ అన్నారు. బుదవారం మండలంలోని కోలన్‌పల్లి గ్రామంలో డ్రమ్ సీడర్ దమ్ము పద్ధతి ద్వారా నేరుగా విత్తే విధానాన్ని క్షేత్రస్థాయి ప్రదరనతో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డ్రమ్ సీడర్ పద్ధతి ద్వారా 12 కేజీ ఒక ఎకరానికి చొప్పున విత్తన మోతాదు, కూలీల కొరత అధిగమించవచ్చుఇ పంట కోత ముందుగానే వస్తుంది దీని వల్ల రెండవ పంట కూడా 7-10 రోజుల ము9ందు విత్తుకోవచ్చని అన్నారు. ఈ పద్ధతి ద్వారా రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయా అధికారి గుమ్మడి వీరభద్రం, ఏఈవో పసరగొండ మనస్విని, రైతులు గడ్డలా ప్రమోద్, భాస్కర్, రవి, సరంగం పాల్గొన్నారు.

## డబుల్‌బెడ్‌రూమ్ నిర్మాణ పనులను పరిశీలించిన డీఈ

రాయపర్తి, డిసెంబర్ 14, ప్రభాతవార్త



రాయపర్తి మండల కేంద్రంలో నిర్మాణంలో ఉన్న జర్నలిస్టుల డబుల్‌బెడ్రూంల గృహ నిర్మాణాల సముదాయ పనులను బుదవారం హౌసింగ్ వరంగల్ ఉమ్మడి జిల్లా డీఈ రామిశెట్టి రవీందర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

## ప్లాంటేషన్ మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలి

**-భూపాలపల్లి ఎఫ్‌డిఓ కృష్ణ ప్రసాద్**

మల్హార్‌రావు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

ప్లాంటేషన్‌లో నాటిప మొక్కల సంరక్షణకు చర్యలు తీసుకోవాలని భూపాలపల్లి ఎఫ్‌డిఓ కృష్ణ ప్రసాదన అన్నారు. బుధవారం మండలంలోని తాడిచర్ల, పెద్దతూండ్ల, శాత్రాజ్‌పల్లి, కొయ్యూర్ బీట్‌ల పరిధిలోని ప్లాంటేషన్‌లను సెక్షన్ అధికారి శ్రీనివాస్ రెడ్డితో కలిసి పరిశీలించారు. అడవులు, వన్యప్రాణుల రక్షణకై ప్రత్యేక చర్యలు చేపట్టాలని అన్నారు. ఈకార్యక్రమంలో అటవీశాఖ సిబ్బంది పాల్గొన్నారు.



# ఆవారాగాళ్ల వాహనాల అడ్డా!

**పాదచారులకు అవస్థ!**

**అడ్డగోలుగు దుకాణాల తీరు!**

**డ్రైనేజిలతో పాటు రోడ్లు ఆక్రమణ!**

**ఇరుకు రోడ్లలో పార్కింగ్!**

పరకాల- ప్రభాతవార్త

పరకాల పురపాలక సంఘం పరిధిలో దినదినం రద్దీ పెరుగుతోంది. దీంతో వాహనాల సంఖ్య కూడా భారీగా పెరిగిపోతుంది. అయితే ప్రధాన రోడ్లు వెంట దుకాణాల సంఖ్యల కూడా పెరిగిపోయింది. దీంతో వాహనదారులకు పార్కింగ్ స్థలాలు లేక నడిరోడ్డు మీదనే వాహనాలను నిలుపుతున్నారు. ఈ క్రమంలో ఇరుకురోలలో పార్కింగ్ చేయడం ద్వారా పాదాచారారులకు అవస్థ కులుగుతుంది. కొందరు వ్యాపారులు డ్రైనేజీని దాటి రోడ్డు మీదనే తమ అమ్మక వస్తువులు పెంచడంతో రహదారి ఇరుక్కుగా మారి జనాటంకంగా పరిణమించింది. దీనికి తోడుగా కొందరు ఆవారాగాళ్లు ఇప్పుడే వస్తానంటూ ఆయా షాపుల ముందు ద్విచక్ర వాహనాలను నిలిపివేయడం ఇక్కడ ప్రధాన సమస్యగా మారింది. ఇటు పురపాలక సంఘం గానీ, పోలీసులు అలాంటి వారిపై ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు తీసుకోవడంతో వారి ఆగడాలకు అడ్డు అదుపు లేకుండా పోయిందని పలువురు పేర్కొంటున్నారు. ఇందులో చిరు వ్యాపారులు తోపుడు బండ్ల ఆగడాలు మిరిపోతున్నాయని ఆరోపిస్తున్నారు. వేలాది రూపాయలు చెల్లించి రూములలో దుకాణాలు పెట్టుకున్న వారి ముందు తోపుడు బండ్లను పెట్టుకొని దుకాణదారుడి వద్దకు వెళ్లేందుకు దారి లేకుండా చేసి దౌర్జన్యాలకు పూనుకుంటున్నారని ఆరోపణ మరికొందరైతే ప్రధాన రహదారి సమీపంలో ఉన్న సందుల్లో ద్విచక్ర వాహనాలను నిలిపి ఉదయం పెట్టి ఏ రాత్రో తీసుకుపోతున్నారు. దీంతో ఆ ప్రాంతవాసులకు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. కనీసం ఆటో సైతం వెళ్లకుండా దారిపై వాహనాలను నిలుపుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటే తప్ప సమస్య పరిష్కారం కాదని చెబుతున్నారు.

**హోటలల్లో ఆవారాల తిష్ట!...**

పరకాల పట్టణంలో పలు కూటళ్ళలో పని పాల లేని వారు బూత్ కానీ కొడుతూ గంటల తరబడి తిష్టవేసి వ్యాపారులను ఇబ్బందికి గురి చేయదం షరా మామూలుగా మారింది. ఆ వ్యాపార నిర్వాహకుడు వారికి అభ్యంతరం చెబితే అసభ్యంగా ప్రవర్తించడం వారి రివాజు, గంటల తరబడి ఆవారా గాళ్ల వ్యవహారం ఆ వ్యాపారులు అవస్థ పడుతున్నామని వాపోతున్నారు.

# కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఆదరణ చూడలేకనే దాడులు

**యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

పరకాల, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాంగ్రెస్ పార్టీకి వచ్చే ఆదరణ చూడలేకనే కేసిఆర్ ప్రభుత్వం దాడి చూపిస్తుందని యూత్ కాంగ్రెష్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ ఆరోపించారు. బుదవారం పరకాల పట్టణ కేంద్రంలో పిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పరకాల నియోజకవర్గ ఇంచార్జి ఇనగాల వెంకటరామిరెడ్డి ఆదేశాల మేరకు పరకాల పట్టణ కేంద్రంలో బస్టాండ్ వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాదళ్ జిల్లా అధ్యక్షులు బొచ్చు చందర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్‌పై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు దాడి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి వస్తున్నటువంటి ఆదరణ తట్టుకోలేక సోషల్‌మీడియాలో కాంగ్రెస్ పార్టీ యాక్టివ్‌గా ఉండడం రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నటువంటి అక్రమాలను అన్యాయాలను ఎప్పటికప్పుడు ఎండగడుతున్నటువంటి



సందర్భంగా కాంగ్రెస్ పార్టీ వార్ దాడిని ఇది ముమ్మాటికి రాష్ట్ర ప్రభుత్వ కేసిఆర్ చేస్తున్నటువంటి దాడిగా బావిస్తూ నామని పోలీసు కనీసం నోటీసులు కూడా ఇవ్వకుండా అక్రమంగా ఆఫీసులకు చొరబడి కంప్యూటర్లు ల్యాప్టాప్లు తీసుకెళ్లడం అమానుషం అన్నారు. కేవలం కేసిఆర్ ప్రభుత్వాన్ని చేస్తున్నటువంటి ఆగడాలని ప్రజల్లోకి తీసుకెళ్తున్నారని ఓర్వలేకనే ఈ దాడి చేయడం జరిగిందన్నారు. ఇటువంటి దాడులు ఎన్ని చేపించిన కాంగ్రెస్ ఆదరణ పెరుగుతూనే ఉంటుందని రానున్న రోజుల్లో కేసిఆర్‌ను గద్దెదించడమే ఏకైక లక్ష్యంగా సోషల్ మీడియా కాంగ్రెస్ పార్టీ అన్ని రంగాలలో రాష్ట్ర ప్రభుత్వం ఆగడాలను ఎండగడదామని ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా వెంట పడతామని రాష్ట్ర ప్రజల పక్షాణ యువకుల పక్షాన విద్యార్థుల పక్షాన కాంగ్రెస్ పార్టీ ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఒంటేరు రామ్మూర్తి, సేవధల్ జిల్లా ఉపాధ్యక్షులు బాలరాజు, మాజీ ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఈర్ల చిన్ని, వనపర్తి నవీన్, చంద్రమౌళి, జీవన్‌రెడ్డి, రవికుమార్, వెంకటేష్, లక్ష్మి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# సేవలో స్పష్టత, లక్ష్యం ముఖ్యం..

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త : సేవలో స్పష్టత, లక్ష్యం ముఖ్యం అని కేయూ వీసీ ఆచార్య టి.రమేష్ అన్నారు. విశ్వవిద్యాలయ జాతీయ సేవాపథకం ఆధ్వర్యంలో సమన్వయ అధికారి డాక్టర్ ఈసం నారాయణ అధ్యక్షతన సెనెట్‌హాల్‌లో ప్రారంభమైన యూనివర్సిటీ స్థాయి యూత్ ఫెస్టివల్‌లో ముఖ్యఅతిథిగా పాల్గొని వాలంటీర్‌లను ఉద్దేశించి ప్రసంగించారు. కరోనా మయంలో జాతీయ సేవాపథకం వాలంటీర్‌ల సేవలు అభినందనీయం అన్నారు. మానవతా హృదయం అంటే జాతీయ సేవా పథకం వాలంటీర్‌లు అని, రాష్ట్రపతి ట్రోఫీ సాధించడంలో ప్రతీ ఒక్క వాలంటీర్‌సేవలు ఉన్నాయన్నారు. కుటుంబం, తల్లిదండ్రులను మరవద్దు అని, వ్యక్తిత్వ నిర్మాణం ఈస్థితిలో జరగాలని, విద్యతో అన్ని సాధ్యం అన్నారు. నాలుగు గోడలకంటే సమాజంతో మమేకం కావడం ముఖ్యమని మదర్‌తెరిస్సా, మహాత్మాగాంధీ సేవలను గుర్తుచేశారు. యూనివర్శిటీ స్థాయిలో జరుగు 11 ఈవెంట్‌లలోని 114మంది విజేతలను డిసెంబరు 16,17తేదీలలో వరంగల్‌లోని కాళోజీ నారాయణరావు ఆరోగ్య విశ్వవిద్యాలయంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని డాక్టర్ ఈసం నారాయణ తెలిపారు.



కార్యక్రమంలో క్యాంపస్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బి.సురేష్‌లాల్, కామర్స్ కళాశాల ప్రిన్సిపాల ఆచార్య పి.వరలక్ష్మీ, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గాదె సమ్మయ్య, మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సదానందం, పి.శ్రీలత, 25మంది ప్రోగ్రాం ఆఫీసరలతో సహా మొత్తం 250మంది వాలంటీర్లు పాల్గొన్నారు.




# వసతిగృహంలో ఉద్యోగులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త : గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ ఆధ్వర్యంలో విశ్వ విద్యాలయ వసతి గృహంలో ఉద్యోగులకు వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఘన వ్యర్థాలను ఎలా నిర్వహించాలి అదే విధంగా నాప్కిన్‌లను ఎలా నిర్వ




హించాలని, ఆహారం కూరగాయల వ్యర్థాలను ఇతర వ్యర్థాలను ఎలా నిర్వహించాలి దీని ద్వారా వర్షా వరణానికి, పరిశుభ్రతకు విఘాతం కలుగకుండా ఎలా నిర్వహించాలి అని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పోరేషన్ బాధ్యులు వివరించారు. వసతిగృహ సంచాలకులు డాక్టర్ బి.మంజుల, సంయుక్త సంచాలకులు సిబ్బంది పాల్గొన్నారు.

## 18వరకు బీఆర్ అంబేద్కర్ వర్సిటీ పరీక్షఫీజు గడువు

ఎడ్యుకేషన్ కేయూ, డిసెంబరు 14 ప్రభాతవార్త : డాక్టర్ బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం పీజీ మొదటి, రెండోసంవత్సరం స్పెల్2 పరీక్షల రుసుము చెల్లించేందుకు ఈనెల 18తుది గడువని రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యార్థులు తమ సమీపంలోని ఆన్‌లైన్ సెంటర్‌లో పేపరుకు రూ.200 చొప్పున చెల్లించాలన్నారు. రెండోసంవత్సరం పరీక్షలు వచ్చేనెల జనవరి 20నుంచి 24వ తేదీ వరకు మొదటి సంవత్సరం పరీక్షలు జనవరి 27నుంచి 31వరకు రోజూ మధ్యాహ్నం 2గంటల నుంచి సాయంత్రం 5గంటలవరకు ఉంటాయని తెలిపారు. సమాచారం కోసం వెబ్‌సైట్‌ను పరిశీలించాలని, మిగతా వివరాలకు 7382929621 /9908089168 సెల్‌నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

## ఫారా లీగల్ వాలంటీర్లకు శిక్షణ



ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ: తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశానుసారం ఇంటర్నేషనల్ జస్టిస్ మిషన్ సహకారంతో జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, వరంగల్ కార్యదర్శి జె. ఉపేందర్‌రావు అధ్యక్షతన ఫారా లీగల్ వాలంటీర్ల శిక్షణ కార్యక్రమం న్యాయ సేవా సదన్ బిల్డింగ్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అథిగా విచ్చేసిన వరంగల్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్మన్ వరంగల్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే.రాధాదేవి హాజరయ్యారు. ఈ సందర్బంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి కే రాధాదేవి మాట్లాడుతూ ఫారా లీగల్ వాలంటీర్లు ప్రజలకు న్యాయ సేవాధికార సంస్థలకు వారధిగా నడుచుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం ఇంటర్నేషనల్ జస్టీస్ మిషన్, ఫౌండేషన్ ఫర్ సస్టేనబుల్ డెవలప్మెంట్ వారు అందించినవ ఇషయాలపై చట్టాలపై క్షుణ్ణంగా అర్థం చేసుకొని ప్రజలకు అవగాహన కల్పించాల్సిందిగా తెలిపారు. న్యాయసేవా ధికార సంస్థ విధులను, లక్ష్యాలను, ప్రజలకు తెలియజెప్పి ఏ పౌరుడు న్యాయాన్ని కోల్పోకుండా ఫారా లీగల్ వాలంటీర్లు బాధ్యత తీసుకోవాలని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో హ్యూమన్ ట్రాఫికింగ్, బాండెడ్ లేబర్ అబాలిషన్‌యాక్టు, చైల్డ్ అండ్ అడాల్సెంట్, లేబర్ ప్రొహిబీషన్ అండ్ రెగ్యులేషన్ యాక్టు, న్యాయ సేవా సంస్థ యొక్క విధులు లక్ష్యాలను వివరించారు.న్యాయసేవా అధికార సంస్థ కార్యదర్శి జె.ఉపేందర్ రావు, ఐజెయం టీం సభ్యులు వి.జయరాజ్, యూనివర్సిటీ ఆఫ్‌లా కాలేజ్ స్టూడెంట్స్ ఆదర్శ లా కాలేజ్ స్టూడెంట్స్ వర్కర్లు పాల్గొన్నారు.

## ఎమ్మార్పీఎస్ జాతీయ మహాసభను విజయవంతం చేయాలి



శాయంపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త : మండలకేంద్రంలోని బస్టాండ్ కూడలివద్ద ఎమ్మార్పీఎస్ మండల గ్రామసభ్యుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మండల కన్వీనర్ బొచ్చు అనంత్ పాల్గొని మాట్లాడుతూ వచ్చేనెల జనవరి ఆరవ తేదీన బెంగళూరులో జరగబోయే జాతీయ మహాసభను విజయవంతం చేయడానికి శాయంపేట మండలంలోని ప్రతీ గ్రామానికి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులను ఎన్నుకుని జాతీయ మహాసభను ఎమ్మార్పీఎస్‌ను ఇంకా ఊరూరా ఉద్యమాన్ని కమిటీల ద్వారా వేసి మహాసభను విజయవంతం చేయాలనానరు. కార్యక్రమంలో మైలారం గ్రామ అధ్యక్షునిగా మసికె రాజును ఎన్నుకున్నారు.పెద్దకొడెపాక నుంచి మందరాజు, మండల నాయకులు అరికిల్ల దేవయ్య, మస్కేసదయ్య, అరికిల్ల మొగిలి, పెండల సాంబయ్య, హరీష్ పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజ్ విద్యార్థి సెంట్రల్ యూనివర్సిటీకి ఎంపిక

ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ: తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ అర్ధశాస్త్ర విభాగంలో పోస్టు గ్రాడ్యుయేషన్ సీటు సాధించిన యూనివర్సిటీ ఆర్ట్స్



అండ్ సైన్స్ కళాశాల బీఏ ఫైనల్ ఇయర్ విద్యార్థి నాగరాజుని కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫేసర్ బన్న ఐలయ్య అభినందించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంవత్సరంలో దేశవ్యాప్తంగా నేక ప్రతిష్టాత్మకమైన విద్యాలయాలలో ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు సీట్లు సాధించారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల అర్థశాస్త్ర విభాగం అధ్యాపకులు డాక్టర్ శ్రీధర్‌కుమార్, డాక్టర్ తిరునరహరి శేష, చరిత్ర విభాగం ఇంచార్జి డాక్టర్ బిక్షపతి, డాక్టర్ ఫిరోజ్, చందులాల్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు కేసీఆర్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం



శాయంపేట, డిసెంబరు 14 ప్రభాతవార్త : తెలంగాణ కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల వ్యూహకర్త సునీల్ కార్యాలయంలో సైబర్‌క్రైమ్ పోలీసులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కాంగ్రెస్‌పార్టీకి సంబంధించి కంప్యూటర్ స్వాదీనం చేసుకుని అక్రమ అరెస్టులు చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ మండలపార్టీ ఆధ్వర్యంలో శాయంపేట మండలకేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్బంగా కాంగ్రెస్ మండల నాయకులు మారెపల్లి రవీందర్ మాట్లాడుతూ సోషల్‌మీడియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రజలకు తెలియచేస్తూ చైతన్యపరుస్తుంటే ఓర్వలేక టీఆర్‌ఎస్‌ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల ద్వారా అణచివేస్తుందని విమర్శించారు. రాబోయేరోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. టీఆర్‌ఎస్ ప్రభుత్వం అక్రమంగా అరెస్టుచేసి విలువైన కాంగ్రెస్‌పార్టీ సామాగ్రిని స్వాధీనంచేసుకోవం ఇది కేసీఆర్ నియంతృత్వ పోకడలకు నిదర్శనం అని విమర్శించారు. రాబోయే రోజుల్లో ప్రజల చేతిలో టీఆర్‌ఎస్ పార్టీకి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. కార్యక్రమంలో మారెపల్లి బుజ్జన్న, చింతల రవిపాల్, మారిపల్లి రాజు, రమేష్,వెంకట్‌రెడ్డి, రాజిరెడ్డినడ, కొమ్ముల విష్ణు, రఫీ, మార్కండేయ, చింతలభాస్కర్ పాల్గొన్నారు.

## ప్రజావ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్న ప్రభుత్వం: నాయిని

### వార్‌రూమ్‌పై దాడిని ఖండించిన కాంగ్రెస్ శేణులు



ప్రభాతవార్త ప్రతినిధి– హన్మకొండ: రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతూ చట్టవిరుద్ధంగా వ్యవ హరిస్తుందని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు.కాంగ్రెస్ వార్ రూమ్‌పైన దాడిని హన్మకొండ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు బుదవారం తీవ్రంగా ఖండించారు. టిపిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ వార్‌రూమ్‌పై దాడిని నిరసిస్తూ నాయిని రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కూడలిలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసుల దాడి సీజ్ చేయడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ వార్‌రూమ్‌లో కాంగ్రెస్ వ్యవహారాలు జరుగుతాయి. ఇక్కడ పోలీసుల పెత్తం ఏమిటని కేసీఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెలుతుంటే పోలీసులు ఇలా వ్యవహరించడం దారుణమన్నారు. ప్రభుత్వంపై ప్రజల్లో రోజు రోజుకు వ్యతిరేకత పెరుగుతుందని, వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే టిఆర్ఎస్ పార్టీ నేతలు ఇలాండి దాడులకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య, కార్పొరేటర్లు తోట వెంకటేశ్వర్లు, పోతుల శ్రీమాన్, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బంక సరళ, జిల్లా ఎస్సీ డిపార్టుమెంట్ చైర్మన్ డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ, జిల్లా ఓబీసీ డిపార్టుమెంట్ చైర్మన్ బొమ్మతి విక్రం, గ్రేటర్ వరంగల్ మైనారిటీ కాంగ్రెస్ చైర్మన్ మీర్జా అజీజుల్లా బేగ్, జిల్లా ఐఎన్‌టియూసి చైర్మన్ కూర వెంకట్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పల్లె రాహుల్‌రెడ్డి, జిల్లా ఎన్ఎస్‌యూఐ అధ్యక్షుడు పల్లకొండ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

# నియంతృత్వ పాలనలో కేసిఆర్ ప్రభుత్వం

**నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మంగళవారం హైదరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్ కాంగ్రెస్ వ్యూహ కర్త సునిల్ కనుగోలి కార్యాలయంపై పోలీసులు దాడులు జరిపి సీజ్ చేసిన తీరు ప్రజాస్వామ్య విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో బుదవారం ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, నర్సంపేట మాజీ శాసన సభ్యుడు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం జాతీయ రహదారిపై ధర్నా, రాస్తారోకో నిర్వహించి కేసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన కొనసాగి చాలా రోజులు అయిందని ప్రస్తుతం టిఆర్ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ నియంతృత్వ పాలన కొనసాగిస్తూ ప్రశ్నించిన కాంగ్రెస్ నాయకులను గొంతు నొక్కుతూ అక్రమ అరెస్టులతో పాటు పోలీసులతో దాడులు నిర్వహించడం శోచనీయమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఇలాంటి



నియంతృత్వ పాలనకు స్వస్తి చెప్పి ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి రాజ్యాంగ బద్ధంగా పాలన కొనసాగించాలని లేని పక్షంలో రాభోయే రోజుల్లో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రజలు సరైన గుణపాఠం చెప్పడం దగ్గరలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి మాలోతు రమేష్, వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్, మాలోతు చిరణ్‌సింగ్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు పురుషోత్తమ సురేష్, అంజలి మోహన్, సంపత్‌రెడ్డి, కొమురారెడ్డి, బావుసింగ్, కుసుంబ రఘుపతి, కుమారస్వామి, సుధాకర్, శేఖర్, రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

**దుగ్గొండిలో...**
హైదరాబాద్‌లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వార్ రూమ్‌పై పోలీసులు చేసిన దాడికి నిరసిస్తూ మండలంలోని గిర్నిబావిలో పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని గిర్నిబావిలో వరంగల్ నర్సంపేట ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నాయకులు ధర్నా చేసి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తోకల శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ కమీషనరేట్ ముట్టడికి మద్దతుగా కేసిఆర్ దిష్టిబొమ్మను దహనం చేశామన్నారు. అక్రమ దాడులను నిరసిస్తూ ధర్నా చేస్తున్నామన్నారు. అనంతరం గంట సేపు రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎర్రల్ల బాబు, నాయకులు, ఆవుల నర్సింహారెడ్డి, రామారావు, ఒలిగె నర్సింగరావు, ఎర్రబంటి నర్సింగరావు, వలుస రాంమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన వదూవరులను ఆశీర్వదించిన జడ్పిఫ్లోర్‌లీడర్



**నెక్కొండ, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని రెడ్లవాడ గ్రామ పార్టీ అధ్యక్షులు గడుదాసు వేణుగోపాల్ కుమార్తె వివాహనికి హాజరై నూతన వదూవరులను జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న ఆశీర్వదించారు. అనంతరం చెరువు కొమ్ముతండాకు చెందిన బాణోతు మానస- ప్రవీణ్‌కుమార్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మండల ఎంపిపి జాటోతు రమేష్‌నాయక్, మండల పార్టీ అధ్యయక్షులతు సంగతాతసి సూరయ్య, మండల నాయకులతతు లావుడ్యా హరికిషన్, సంపత్‌రావు, ఆటిపలల్తిత శివకుమార్, ఆవులత చంద్రతయ్య, రెడ్లవాడ చెరువుకొమ్ముండా గ్రామాల సర్పంచ్లఉ ఎంపిటిసిలు ఇర ప్రజా ప్రినిధులు నాయకులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**దుగ్గొండి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన మాజీ ఎంపి టిసి కోరె ఐలయ్య గుండెపోటుతో మృతిచెందారు. బుదవారం మృతుడి ప్రార్థీవ దేహానికి జడ్పి ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న పూల మాల వేసి సంతాపం తెలిపారు. ఎలా మృతిచెందారు. వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ పరామర్శలో ఎంపిపి కాట్ల కోమల భద్రయ్య, స్థానిక సర్పంచ్ ఓడేటి తిరుపతిరెడ్డి, బుర్రి తిరుపతి, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న



**చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రానికి చెందిన బిజెపి సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య కూతురు మానస- ప్రణయ్‌కుమార్‌ల వివాహానికి వరంగల్ జిల్లా పరిషత్ ఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న బీఆర్ఎస్ పార్టీ మండల కన్వీనర్‌లు కంది కృష్ణారెడ్డిలు హాజరై నూతన వదూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా పెద్ది స్వప్న నూతన వదూరులకు నూతన వస్త్రాలు బహూకరించారు. ఈ వేడుకల్లో జడ్పి కోఆప్షన్ సభ్యులు ఎండి రఫి, జన్నుతుల రాంరెడ్డి, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు కంది కృష్ణచైతన్యరెడ్డి, నాంపెల్లి మలయల్య, వనపర్తి శోభన్, జంగిలి కిరణ్, బాదావత్ రవి, సన్ని తదితరులు పాల్గొన్నారు.

## దళితులంటే చిన్న చూపా...!

**బట్టు సాంబయ్య**



**నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
ప్రతి నెల 30వ తేదిన జరిగే పౌరహక్కుల దినోత్సవానికి కొన్ని శాఖల అధికారులు గైర్హాజరు అవుతూ దళితులంటే చిన్న చూపు చూస్తున్నారని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా అధ్యక్షుడు బట్టు సాంబయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బుదవారం రిజిస్టర్ పోస్టు ద్వారా గైర్హాజరు అవుతున్న వివిధ శాఖల అధికారులపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి నెల 30వ తేదిన ఆయా గ్రామాలలో ఎంపిక చేసిన దళిత కాలనీలో ఏర్పాటు చేసే పౌరహక్కుల దినోత్సవానికి తహసీల్దార్, సిబ్బంది, ఎంపిడివో, సిబ్బంది, ఉపాధిహామి, సిబ్బంది, వ్యవసాయ శాఖ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లు హాజరు అవుతున్నారే తప్పా మిగతా శాఖల అధికారులు గైర్హాజరు అవుతూ దళితులను కించపరిచే విధంగా వ్యవహరిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. గైర్హాజరువుతున్న డివిజన్ సంక్షేమ శాఖ అధికారులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌తో పాటు, సీడీపీవో, ఐకేపి ఏపిఎం, సీసీలు, ప్రాథమిక వైద్యశాల వైద్యులు, సిబ్బంది, పశువైద్యశాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు మండల విద్యాధికారి మిషన్‌భగీరథ అధికారులు ఉనాన్నరని వీరిపై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు.

## పోస్టు ఆఫీసు సేవలు సద్వినియోగ పర్చుకోవాలి



**నల్లబెల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
కేంద్ర ప్రభుత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే పోస్టు ఆఫీసు సేవలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలని ఆ శాఖ ఏఎస్‌పి ప్రభాకర్ పేర్కొన్నారు. బుదవారం మండల కేంద్రంలోని సబ్‌పోస్టు ఆఫీసును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేపట్టి పెన్షన్ పంపిణి సరళిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోస్టల్ శాఖలో ఉన్న సదుపాయాలను స్కీములను ప్రజలకు ఎప్పటికప్పుడు సిబ్బంది అవగాహన కల్పించి భాగస్వాములును చేయాలని ఆయన ఆదేశించారు. శాఖలోని ఎస్‌బి, ఆర్‌డి, పీడీ, ఎస్ఎస్ఏ అకౌంట్స్ తో పాటు ప్రమాధబీమా, గ్రూప్ బీమా పాలసీలు, జీవన్ ప్రమాన్, ధృవీకరణ పత్రాలు ఐపి వీబీ బ్యాంకు సేవలు, ఆధార్ సర్వీసెస్, డిజిటల్ చెల్లింపులు సులభంగా ఏవిధంగా ప్రారంభం చేయవచ్చో బీపీఎంలకు అవగాహన కల్పించారు. ఎప్పటికప్పుడు ప్రజలకు అర్థం అయ్యేలా పోస్టాఫీసు సేవలను దగ్గరుండి అవగాహన కల్పించి నూతన ఖాతాలను ప్రారంభించాలన్నారు. ఈ కార్యక్రమంలో మేయిల్ ఓవర్సిల్ శ్రీరామరాజు, జగదీశ్వర్, స్థానిక ఎస్‌పిఎం జె.కుమారస్వామి, బీపీఎంలు బాబు, మల్లేషం, చేరాలు, సురేష్, ఏబిఎంలు తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్‌చెడలో బోరు పనులు ప్రారంభం



**చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండలంలోని అక్కల్‌చెడ గ్రామంలో సర్పంచ్ తూటి పావని రమేష్, చీర్స్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకులు బత్తిని అశోక్‌గౌడ్‌లు మధురవాణిలు బుధవారం ప్రారంభించారు. గ్రామంలోని బొడ్రాయి సెంటర్ పరిధిలో హైదరాబాద్‌కు చెందిన చీర్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో బోరు పనులను ప్రారంభోత్సవం చేశారు. గ్రామ ప్రజలకు తాగునీటి ఎద్దడిని నివారించడానికి ఈ బోరును వేసినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంస్థ కోఆరినేటర్ ఆకుల అశోక్‌గౌడ్, కీర్తికుమార్, ఉదయ్‌కుమార్, ఉపసర్పంచ్ బానోతు వీరన్న, వార్డు సభ్యులు ఆకుల అశోక్, స్వామి, ఇస్లావత్ సేవియా, పెద్దమ్మల సతీష్, సారయ్య, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్ షేక్ హయాజ్, శేఖర్,పాల్గొన్నారు.

## గోదాముల్లో విజిలెన్స్ అధికారుల తనిఖీలు



**చెన్నారావుపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
మండల కేంద్రంలోని ఓ గోదాములో మంగళవారం సాయంత్రం విజిలెన్స్ అధికారులు తనిఖీలు నిర్వహించారు. వివిధ రైస్ మిల్లుల్లో పిడిఎస్ బియ్యాన్ని నూకలుగా మార్చి ఈ గోదాములో నిల్వ ఉన్నట్లు అందిన సమాచారం మేరకు విజిలెన్స్ అధికారులు ఈ తనిఖీలు నిర్వహించినట్లు సమాచారం అనంతరం డీటీసీఎఫ్ రవీందర్ రావు ఆధ్వర్యంలో గోదాములో ఉన్న అన్ని రకాల సరుకులను పరీక్ష నిమిత్తం శాంపిల్స్ తీసుకున్నారు. వీటి జిల్లా పౌర సరఫరా శాఖ క్వాలిటీ కంట్రోల్ కోసం పంపిస్తున్నామని స్పూర్తి స్థాయిలో నివేదిక వచ్చే వరకు ఇట్టి గోదాములో ఎగుమతులు దిగుమతులు జరపకుండా సంబంధిత యజమాని సమక్షంలో సీల్ చేసిన తాళాలు తీసుకున్నట్లు డిటిపిఎస్ తెలిపారు.

# ములుగులో కాంగ్రెస్ పార్టీ ధర్నా రాస్తారోకో

## ముఖ్యమంత్రి కేసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

*ములుగు, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*

టిపిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధానకార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి ఆధ్వర్యంలో బుధవారం ములుగు జాతీయ రహదారిపై కాంగ్రెస్ పార్టీ సామాజిక మధ్యమ విభాగ కార్యాలయంపై పోలీసుల దాడిని నిరసిస్తూ ధర్నా రాస్తారోకో జరిపి సిఎం కేసిఆర్ దిష్టి బొమ్మ దగ్దం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారని హైదరాబాద్, మాదాపూర్ లోని సోషల్ మీడియా కార్యాలయంపై సైబర్ క్రైం పోలీసులు దాడి చేసి అరెస్టు చేయడం శోచనీయమని అన్నారు. రాజకీయాలలో విమర్శలు, ప్రతి విమర్శలు ఉంటాయని తెలిపారు. సిఎం కేసిఆర్ ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్తుంటే దాడులు, అక్రమ అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ వార్ రూంలో పార్టీ వ్యవహారాలు జరుగుతాయని పోలీసులు తల దూర్చడం సరికాదని వారు తెలిపారు. ఈ నిర్బంధం ఇలాగే కొనసాగితే ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో ములుగు బ్లాక్ కాం గ్రేస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బానోతు రవి చందర్, ఫిషర్ మెన్ జిల్లా అధ్యక్షులు కంబాల రవి, మండల పార్టీ అధ్యక్షులు ఎండీ చాంద్ పాషా, వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, మైనార్టీ సెల్ మండల అధ్యక్షులు షకీల్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు తిరుపతి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి శంకరయ్య, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధానకార్యదర్శి జక్కుల రేవంత్ యాదవ్, మండల అధ్యక్షులు కుక్కల నాగరాజు, అధికార ప్రతినిధి వంశీ కృష్ణ, నాయకులు నూనేటి శ్యాం, రాజేశ్వర్ రావు, కొంగరి నరేందర్, కొమురన్న, బోడ రఘు, బుతుకురి రవి, సుధాకర్, కిరణ్, అనిల్, రాజయ్య, శంకర్, మంద కుమార్, రాజు, ప్రవీణ్, ప్రభాకర్, నర్సయ్య, సాంబయ్య, చంద్, చరణ్ తదితరులు పాల్గొన్నారు.



# కేసీఆర్ చేయిస్తున్న దాడులకు బయపడేది లేదు

## కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త కార్యాలయం పోలీసుల దాడి

## వార్‌రూంపై పోలీసుల దాడిని ఖండించిన కాంగ్రెస్

*మంగపేట డిశంబర్14, ప్రభాతవార్త*

తెలంగాణాలో నియంత పాలన సాగుతుందని దీనిని ప్రతీ ఒక్కరూ ఖండించాలని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య పిలుపు నిచ్చారు. మంగపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైలా జయరాంరెడ్డి అధ్యక్షతన సమావేశాన్ని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేశారు. ముఖ్య అతిధిగా హాజరైన సోమయ్య మాట్లాడారు.

టీపీసీసీ ఆదేశాల మేరకు, ములుగు ఎమ్మెల్యే సీతక్క, జిల్లా అధ్యక్షులు నల్లెల కుమారస్వామి సూచన మేరకు మంగపేట పార్టీ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేశారు. తెలంగాణాలో అరాచక పాలన నడుస్తుందని, కాంగ్రెస్ పార్టీ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసులు దాడి చేసి ఆ కార్యాలయాన్ని సీజ్ చేయడం అప్రజాస్వామికమని కాంగ్రెస్ పార్టీ వార్‌రూంపై దాడిని తీవ్రంగా ఖండించారు. మంగళవారం సోషల్ మీడియా కార్యాలయంపై పోలీసులు దాడి చేయడం అవివేకమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, అవినీతిని ఎప్పటి కప్పుడు ప్రజలకు తెలియజేస్తూ, ప్రజలను చైతన్య వంతులను చేస్తూ తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వంపై ప్రజల పక్షాన ప్రశ్నించే ప్రజా గొంతుకలను నొక్కి అక్రమ అరెస్టలను చేయడం దుర్మార్గమైన చర్య అని సోమయ్య విమర్శించారు. ఇదే విధంగా రాష్టంలో కక్ష్య సాధింపు చర్యలకు దిగితే సహించేది లేదని అన్ని జిల్లా కేంద్రాల్లో, మండల కేంద్రాల్లో రార్ష వ్యాప్తంగా ఆంధోళనలు చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు గుమ్మడి సురేందర్, నియోజక వర్గ యూత్ ప్రెసిడెంట్ ఇసార్‌ఖాన్, మైనార్టీ సెల్ జిల్లా కార్యదర్శి మైబుద్దిన్, జిల్లా యూత్ కార్యదర్శి ఉజ్వల్, మండల ఉపాధ్యఓఉలు తూడి భగవాన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి అయ్యోరి యానయ్య, కిసాన్‌సెల్ మండల అధ్యక్షులు చౌళం వెంకటేశ్వర్లు, చాద మల్లయ్య, ముత్తినేని ఆదినారాయణ, మైనార్టీ మండల అధ్యక్షులు హిదయతుల్లా, యూత్ మండల అధ్యక్షులు మురుకుట్ల నరేందర్, మండల సోషల్ మీడియా ఇంచార్జి కర్రి నాగేంద్రబాబు, మండల సీనియర్ నాయకులు దామెర సారయ్య, కారుబోతుల నర్సయ్య, తాలూకా సంపత్, తోట అశోక్, బోడ జయరాజ్, చెట్టుపల్లి వెంకటేశ్వర్లు, బేత నర్సింహారావు పాల్గొన్నారు.




# అందరి సహకారంతో భారాస బలోపేతానికి కృషి చేస్తా

**-కార్యకర్తల నుండి నాయకులతో కలిసి పనిచేస్తా**

**-అధిష్టానం ఆదేశాలతోనే ప్రగతిబాటలు**

**-భారాస నూతన మండల అధ్యక్షుడు గదండుగుల మల్లయ్య**

*తాడ్వాయి, ప్రభాతవార్త :*

ఏజెన్సీ ప్రాంతమైన తాడ్వాయి మండల అభివృద్ధిని భారాస పార్టీని బలోపేతం చేసేందుకు అందరి సహకారం తీసుకుంటానని, మేడారం గ్రామస్తులు దండుగల మల్లయ్య అన్నారు. గురువారం తాడ్వాయిలో విలేకర్లతో మాట్లాడుతూ .. అదిష్టానం తనపైన ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పనిచేస్తానని నూతనంగా మండల అధ్యక్షుడిగా తనను ఎంపిక చేసినందుకు ములుగు జిల్లా జడ్పీచైర్మన్ కుసుమ జగదీష్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన ఎంపికకు సహకరించిన కార్యకర్తలు, నాయకులకు అభినందనలు తెలిపారు. ఇప్పటి నుండి తాడ్వాయి మండల వ్యాప్తంగా గ్రామాలలో పర్యటించి కార్యకర్తల నుండి నాయకుల వరకు సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీ, ఎంపీపీ అందరి సహకారం తీసుకుంటానని అన్నారు. పార్టీని బలోపేతం చేసే దిశగా ఎల్లావేళలా పనిచేస్తానని అన్నారు. కార్యకర్తలను విస్మరించనని, పార్టీ బలాన్ని అభివృద్ధిని తన భుజాలపై వేసుకుని కృషి చేస్తానని అన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థికసాయం

*కొడకండ్ల, డిసెంబరు14 ప్రభాతవార్త :*

మండలంలోని రామవరం గ్రామంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు ఒడపల్లి వీరేష్ ఇటీవల హైదరాబాద్‌లో రోడ్డుప్రమాదంలో మృతిచెందగా దశదిన కర్మ కార్యక్రమంలో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించి బాధిత కుటుంబానికి రూ.13,500 నగదు ఆర్థికసాయం అందచేశారు. ఈసందర్భంగా ఆర్థికసాయం అందించిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు సిందెరామోజీ, మదుల శిరీషమల్లేశ్, తండా ఆంజనేయులు, సింది సందీప్, తాడోజు సోమరాములు, తోట మురళి, కౌడగాని నవీన్, ఎడెల్లి రణదీర్, మేటి సోమరాములు, గరిడే శ్రీనివాస్, కాంతరి సురేష్, కె.కర్ణాకర్, మేటి నరసింహస్వామి, కొడగాని నగయ్య ఉన్నారు. కార్యక్రమంలో సందీప్, నవీన్, సురేష్, శ్రీను, కర్ణాకర్, నాగయ్య, మహేందర్, రణధీర్, గ్రామనాయకులు పాల్గొన్నారు.

# ములుగు వార్త

## ఉపాధ్యాయుల కృషి దాత దాతృత్వం

**పాఠశాలకు 12 డ్యూయల్ బెంచ్‌ల అందజేత**

**ఎన్ఆర్ఐవిఏ సంస్థకు కృతజ్ఞతలు తెలిపిన హెచ్ఎం**

*వెంకటాపూర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త :*

వెంకటాపూర్ మండలంలోని కేశవాపూర్ గ్రామపంచాయతీ పరిధిలోని



ఒడ్డెరగూడెం ప్రాథమిక పాఠశాలకు ఎన్ఆర్ఐవిఏ సంస్థ అధినేత కొడకండ్ల కార్తీక్ ఆధ్వర్యంలో 12 డ్యుయల్ డెస్క్ బెంచీలు, రెండు గదుల్లో పాలిష్ బండ, రెండు చైర్‌లు, ఒక టేబుల్, రెండు గ్రీన్ బోర్డులు ఒక డెల్ కంపెనీ లాప్ టాప్ సమకూర్చి తమ ఔదార్యం చాటుకున్నారు. గ్రామానికి చెందిన కొడకండ్ల చలం సేట్‌కు ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ దేవేందర్, వైస్ చైర్మన్ రమేష్, పిల్లల తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎస్‌టియుటిఎస్ రాష్ట్ర వజ్రోత్సవ వేడుకలను విజయవంతం చేయండి

**ఉపాధ్యాయ ఫెండింగ్ బిల్లులను వెంటనే విడదల చేయాలి**

**జిల్లా అధ్యక్షులు ఎల్లా మధుసుధన్**

*ఏటూర్‌నాగారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

ఈనెల 24,25వ తదీలలో హైదరాబాద్‌లో జరిగే వజ్రోత్సవ వేడుకలల ఉపాధ్యాయులంతా అధిక సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేయాలని ఎస్‌టియుటిఎస్ జిల్లా అధ్యక్షులు ఏల్లా మధుసుధన్ పిలుపునిచ్చారు. బుధవారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలో రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం మండల కార్యవర్గ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏల్ల మధుసుధన్, శిరుప సతీష్ కుమార్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏల్ల మధుసుధన్ మాట్లాడుతూ విద్యా రంగం పరిరక్షణకు ఉపాధ్యాయ సమస్యల పరిష్కారానికి అనునిత్యం పోరాడుతూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం ఎస్‌టియుటిఎస్ ఆవిర్భవించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 24,25 వ తేదీలలో జరిగే వజ్రోత్సవ వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. దీర్ఘకాలింకగా పెండింగ్‌లో ఉన్న విద్యా రంగ, ఉపాధ్యాయుల మెడిల్, సరెండర్, జిపిఎఫ్, తదితర పెండింగ్ బిల్లులను సత్వరమే విడుదల చేయాలని ఉపాద్యాయులకు రావాల్సిన ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో చెల్లింపులు చేయడం ప్రభుత్వ బాధ్యత అని గుర్తు చేశారు. ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యుల అత్యవసర అనారోగ్య సమస్యలకు తీసుకున్న వైద్య చికిత్సల సంబంధించిన మెడికల్ బిల్లులు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు ఏడు సంవత్సరాలుగా పదోన్నతులు కల్పించలేదని, నాలుగు సంవత్సరాలుగా బధిలీలు చేపట్టలలేదన వెంటనే యాజమాన్యాల వారిగా బధిలీలు , పదోన్నతులు చేపట్టాలని ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం అనాలోచితంగా అమలు పరిచిన జివో 317 వలన తీవ్రంగా నష్ట పొయిన ఉపాధ్యాయులకు తమ తమ సొంత జిల్లాలకు బధిలీ అవకాశం కల్పించాలని, ఉపాధ్యాయులు, విద్యార్థులకు మెరుగైన విద్యా బోధన చేసేందుకు బోధనోపకరణాలు తయారీకి టిఎల్ఎం గ్రాంట్స్‌ను విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల ప్రధాన కార్యదర్శి వాంకుడోతు రాం బాబు, జిల్లా అసోసియేట్ అధ్య క్షులు బానోత్ విజయ్, జిల్లా నాయకులు ఉపాధ్యాయులు ఉట్నూరు రాంబాబు, సారికి బంగారు నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు విస్తరణ పనులు బేష్...!

## మరి డ్రైనేజి నిర్మాణం సంగతేంటి..?

### మురికి నీరు ఆగడంతో దుర్వాసనకు చిరునామాగా మండల కేంద్రం



**నల్లబెల్లి- ప్రభాతవార్త:**
నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో గత కొన్ని సంవత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న మండల కేంద్రంలోని ప్రధాన రహదారి విస్తరణ పనులు ఎట్టకేలకు ప్రారంభమై వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నేపథ్యంలో స్థానికులు రోడ్డు విస్తరణ పనులు బేష్ అని రాజకీయాలకు అతీతంగా పేర్కొంటున్నారు. ఇందిలా ఉండగా గత కొంత కాలంగా మండల కేంద్రంలోని డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఎక్కడ మురికి నీరు అక్కడే నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారి దుర్వాసనకు చిరునామాగా ఉంటూ అనారోగ్యం పాలు అవుతున్నామని గ్రామస్తులు పేర్కొంటున్న సంఘటన వరంగల్ గ్రామీణ జిల్లా నల్లబెల్లి మండల కేంద్రంలో చోటుచేసుకుంది. కోట్ల రూపాయల వ్యయంతో మండలంలోని శనిగరం జాతీయ రహదారి క్రాస్‌రోడ్డు నుండి మండల కేంద్రం మీదుగా దుగ్గొండి మండలం గిర్నిబావి వరకు వడెల్పాటి రహదారి నిర్మాణం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో మంజూరి అయింది. ఇందులో భాగంగా నల్లబెల్లి మండల కేంద్రంలోని రోడ్డు విస్తరణ పనులను డివైడర్లు, సెంటర్ లైటింగ్ సిస్టమ్ కోసం ప్రభుత్వం ఈ నిధులను కేటాయించింది. గత నెల రోజుల నుండి మండల కేంద్రంలోని వెడల్పాటి సీసీ రోడ్డు నిర్మాణంతో పాటు ఈ ఇరు మండలాల మధ్య వేగంగా రోడ్డు విస్తరణ పనులు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రోడ్డు విస్తరణ పనులు చేసినా స్థానంలో ఆ రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో ఎక్కడి మురికి నీరు అక్కడే నిల్వ ఉండి దోమలకు నిలయంగా మారి దుర్వాసన వెదజల్లుతుందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం బేష్.. అయితే పక్క డ్రైనేజి వ్యవస్థ సంగతేంటని వారు పాలకులను సూటిగా ప్రశ్నిస్తున్నారు. గతంలో ఉన్న అంతంత మాత్రం డ్రైనేజి వ్యవస్థ ఈ రోడ్డు విస్తరణ పనులతో దెబ్బతిందని వారు వాపోయారు. ఏదేమైనప్పటికి రోడ్డు విస్తరణ పనులతో పాటు పక్కా డ్రైనేజి వ్యవస్థ పనులను కొనసాగించి దోమల నిలయం, దుర్వాసన నుండి గ్రామస్తులను కాపాడాలని స్థానికులు పేర్కొన్నారు.

**వెంటనే డ్రైనేజి పనులు కొనసాగించాలి: పరికి కోర్నెల్...**

రోడ్డు విస్తరణ పనులు నాణ్యతతో వేగంగా జరుగుతుండటం సంతోషకరమని ఈ విస్తరణ పనులకు కృషి చేసిన ఎమ్మెల్యే పెద్దికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అదేవిధంగా వెంటనే రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి వ్యవస్థ పనులను కొనసాగించి మురికి నీరు నిల్వ ఉండకుండా చూడాలని అనగారిన వర్గాల ఐక్యవేదిక వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు పరికి కోర్నెల్ ప్రభుత్వాన్ని కోరారు.

**దుర్వాసనతో జబ్బుల మయం: సట్ల రామకృష్ణ...**

రోడ్డుకు ఇరువైపుల డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేక మురికి నీరు నిల్వ ఉండి దుర్వాసనతో పాటు దోమలకు నిలయంగా మారి అనారోగ్యం పాలు అవుతున్నామని ఈ సమస్య నుండి ప్రజలకు ఆరోగ్యం అందించాలంటే వెంటనే డ్రైనేజి వ్యవస్థను నాణ్యతతో పలు కాలాలు ఉండే విధంగా వెంటనే నిర్మాణం చేపట్టాలని అదేవిధంగా రోడ్డు విస్తరణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే పెద్దికి స్థానికుడు సట్ల రామకృష్ణ అభినందనలు తెలియజేశారు.



# విద్యలో నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలి

-జిల్లా కలెక్టర్ శశాంక



**గార్ల, డిసెంబర్14 ప్రభాతవార్త:**
విద్యలో ప్రాదాన్యతను సంతరించుకున్న నైపుణ్యాలను మెరుగు పరుచుకుంటే తద్వారా పోటిప్రపంచంలో పూర్తాస్థాయిలో రాణించగలుగుతారని జిల్లా కలెక్టర్ శశాంక అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని బంజారా సేవాసమితి పాఠశాలను సంరర్శించి పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సదుపాయాలను, పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతు విద్యతోనే ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి సాధ్యమని, విద్యలో రాణించే వారే తిరుగులేని విజయాన్ని చేజిక్కించుకుంటారని, అందుకు నిరంతర సాధన అవసరమని బాల్యం నుండియే విద్యలో మెలుకువలు నేర్చుకుంటు ఇష్టంగా చేసుకొని కష్టపడి చదువుకోవాలన్నారు. విద్యార్థి దశనుండియే ఉన్నతస్థానానికి వెళ్ళే దిశానిర్ధేశం చేసుకుంటు మార్గనిర్దేశం చేసుకోవాలన్నారు. ఉన్నత చదువలో ఇష్టమైన రంగాన్ని ఎంచుకొని ఆయా రంగంలో లక్ష్యం దిశగా రాణించాలన్నారు. విద్యలో తమవంతు సహాయ సహకారాలను అందజేస్తామన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి మూడ్. శివాజీచౌహన్, సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, పాఠశాల ప్రధానోపాద్యాయులు రమేష్, విద్యాశాఖాధికారులు శ్రీరాములు, సుధాకర్, ఎంఈఓ పూల్‌చంద్, తహశీల్దార్ ఈ.రాము, ఎంపిడిఓ రవీందర్, బిఎస్ఎస్ పాఠశాల వ్యవస్థాపకులు తేజావత్ జోగిరాంనాయక్, పాఠశ్శాల సిబ్బంది, విద్యార్థులు, తదితరులున్నారు.

# కైలాష్ సత్యర్థి పర్యటనను విజయవంతం చేయాలి

## కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు



**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ**
ఈ నెల 18, 19 తేదిలలో నోబెల్ ప్రైజ్ అవార్డుల గ్రహీత కైలాష్ సత్యర్థి జిల్లా పర్యటనను అధికారులు సమన్వయంతో పని చేసి విజయవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం హనుమకొండ జిల్లా కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు, కూడా, చైర్మన్ సుందర్‌రాజ్‌యాదవ్, వరంగల్ జిల్లా కలెక్టర్ డా.గోపి, అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలిసి నోబెల్ శాంతి బహుమతి అవార్డు గ్రహీత కూలాష్ సత్యర్థి హన్మకొండ పర్యటన నేపథ్యంలో హయాగ్రీవచారి గ్రౌండ్‌ను పరిశీలించారు.

# ప్రభుత్వ కళాశాలల విద్యార్థులకు ఎంసెట్ శిక్షణ

(మొదటి పేజీ తరువాయి..)

నిర్వహణకు అంతరాయం లేకుండా లీజర్ పీరియడ్‌లలో విద్యార్థులకు ఎంసెట్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. వచ్చే ఫిబ్రవరిలో ప్రాక్టికల్ పరీక్షలు, మార్చిలో థియరీ పరీక్షలు జరగనున్నాయి. ఆ తరువాత రెండు, మూడు నెలల పాటు ఉచితంగా ఎంసెట్ శిక్షణ ఇచ్చేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. వార్షిక పరీక్షలు పూర్తి అయిన తరువాత విద్యార్థులకు ఉచిత వసతి సౌకర్యంతో పాటు భోజన సదుపాయాలను కూడా కల్పించి శిక్షణ ఇవ్వనున్నారు. ఎంసెట్ శిక్షణకు ముందు చదువులో ప్రతిభ చూపుతున్న విద్యార్థులను గుర్తిస్తారు. సైన్స్ అధ్యాపకులు ఎంసెట్‌పై సదరు విద్యార్థులకు వివరిస్తారు. ముందుగానే ఎంసెట్ శిక్షణకు అవసరమైన స్టడీ మెటీరియల్ అందజేస్తారు. ప్రణాళికాబద్ధంగా విద్యార్థులను ఎంపిక చేసి శిక్షణ ఇచ్చేందుకు చర్యలు తీసుకుంటున్నారు. కళాశాలల్లో విద్యార్థులకు స్క్రీనింగ్ పరీక్ష నిర్వహించి అందుకు అనుగుణంగా బాలురు, బాలికలను ఎంపిక చేసి ఎంసెట్ శిక్షణ ఇవ్వనున్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో రెగ్యులర్ తరగతులను నిర్వహిస్తూనే మరో వైపు ఖాళీ సమయంలో ఎంసెట్ శిక్షణ ఇచ్చే విధంగా సైన్స్ అధ్యాపకులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. విద్యార్థులకు ఇదొక మంచి అవకాశం కావడంతో హర్షాన్ని వ్యక్తం చేసు_న్నారు. ఎంసెట్‌లో మంచి ర్యాంకులు సాధించిన మంచి భవిష్యత్‌కు బాటలు వేసుకునే అవకాశం కలుగుతుంది.

# ఓటరు దరఖాస్తు డిజిటలైజ్‌ను వెంటనే పూర్తి చేయాలి



## ఎన్నికల ప్రధాన అధికారి వికాస్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టీ.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటర్లు నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6, 7, 8 ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ఓటర్ జాబితా రూపకల్పనపై వీడియో సమావేశం ద్వారా సమీక్షించారు. రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, క్షేత్ర స్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి జిల్లాల్లో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26 లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కల్గిన ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. జిల్లా వీడియో కాన్ఫరెన్స్ నుండి కలెక్టర్ రాజీవ్‌గాంధీ హనుమంతు మాట్లాడుతూ జిల్లాలో సకాలంలో దరఖాస్తులు స్క్రూటీని పూర్తి చేస్తామని తెలిపారు. జిల్లాలో సదరం దరకాస్తులు ద్వారా దివ్యాంగ ఓటర్లను గుర్తించామని అన్నారు. పోలింగ్ కేంద్రాల వారిగా మార్కింగ్ ప్రక్రియను త్వరలో పూర్తి చేస్తామని తెలిపారు. ఈ వీడియో సమావేశంలో అదనపు సంధ్యారాణి పరకాల, ఆర్డీవో రాము, ఎన్నికల అధికారులు పాల్గొన్నారు.

# ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం

-పాల్గొన్న వరంగల్ తూర్పు ఎమ్మెల్యే



**ప్రభాతవార్త, పోచమ్మమైదాన్**
ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రారంభోత్సవం సందర్భంగా సీఎం కేసీఆర్ సతీమణి శోభమ్మ, మంత్రులు హరీశ్ రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ఎమ్మెల్సీ కవిత, ప్రజాప్రతినిధులతో వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ పాల్గొన్నారు.

# వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్‌రెడ్డి

**భీమదేవర ల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14:** రాంనగర్ లోని ఆర్వో ప్లాంట్‌ను ఎంసి ఆర్సీ అధ్యక్షుడు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి బుధవారం ప్రారంబించాడు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజల ఆరోగ్య రీత్య మంచి నీటికోసం ఎఫ్‌ఎంసి వారిని కోరగా వాటర్ ప్లాంట్ ఆర్థిక సాయం చేసారని కమ్యూనిటి డెవలప్‌మెంట్ ఫౌండేషన్ టెక్నికల్ సబ్బంది. గ్రామ ప్రజల సహాకారంతో స్వంత భవణం నిర్మి ంచుకోని మంచినీటి పంపిణీ చేయడం అబినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్ ఎంసి జనరల్ మెనేజర్ చంద్రశేఖర్, కమిటి ఫౌండేషన్ జనరల్ మెనేజర్ పరుషోత్తం రావు, గ్రామ పర్పంచ్ భూక్య కవిత, ఎంపిటిసి సట్ల రఘుపతి, ఉపసర్పంచఐలయ్య, మని చందర్, ఎంసిఆర్‌సి పాల్గొన్నారు.



# పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ బత్తిని రమాదేవి**

**వరంగల్ ప్రభాతవార్త డిసెంబర్14:** అంగన్వాడి కేంద్రాలకు వచ్చే పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇవ్వాలని ఐ.సి.డి.ఎస్ సూపర్ వైజర్ బత్తిని రమాదేవి అన్నారు. బుధవారం ఐ.సి.డి.ఎస్ వరంగల్ ప్రాజెక్టు ఉర్సు సెక్టార్ 41వ డివిజన్‌లోని అంగన్వాడి కేంద్రంలో ఆకస్మిక తనికీలు నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆమె మాట్లాడుతూ బొద్రాయి అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన నిర్వహించడం జరిగిందని అన్నారు. పుట్టిన పిల్లలకు వెంటనే ముర్రి



పాలు తాగించాలని కేవలం ఆరు నెలల వరకు తల్లి పాలు తాగించాలని పిల్లలకు వయసు పెరిగిన కొద్ది ఆహార పరిమాణం కూడా పెంచుతూ పప్పులు గ్రుడ్లు, నెయ్యి, పండ్లు, పాలు బలమైన ఆహారం ఇవ్వాలని సూచించారు. ఇంటి పరిసర ప్రాంతాల్లో వ్యక్తిగత శుభ్రత పాటించాలని పిల్లలకు ఆస్తి పాసుల్తకన్నా ఆరోగ్యం ఇవ్వటమే శ్రేయష్కారం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ సిహెచ్ మమత, హెల్పర్ వి.రంగమ్మ, అంగన్వాడి పర్యవేక్షణ కమిటి సభ్యులు సంధూజ, స్పందన, కవిత, జయశ్రీ, అరుణ, కృష్ణవేణి, ఉమ పాల్గొన్నారు.

## నిరుపేదలకు దుప్పట్లు పంపిణీ చేసిన రాజనాల

**-పాల్గొన్న డిప్యూటీ మేయర్**



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గంలోని చౌరస్తాలో పంచాయితీ రాజ్ శాక మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశానుసారం బీఆర్‌ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కల్వకుంట్ల తారకరామారావు ప్రెసిడెంట్‌గా 4 సంవత్సరాలు విజయవంతంగా పూర్తి చేసుకున్న సందర్బంగా వారి పేరు మీద ప్రజలకు 400 దుప్పట్లను పంపిణీ చేసిన బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు రాజనాలశ్రీహరి, డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయినప్పటి నుంచి పార్టీకి విశేష సేవలందించి పార్టీ ప్రతిష్టను సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో ఎన్నో విజయాలు సాధించారని రాబోయే రోజుల్లో తెలంగాణ సీఎం అవ్వాలని ప్రజలు కోరుకుంటున్నారని వారు తెలిపారు. బీఆర్‌ఎస నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో కెసిఆర్ దిష్ట బొమ్మ దగ్ధం



**భీమదేవర పల్లి ప్రభాతవార్త డిసెంబర్ 14:** మండలంలోని ముల్కనూర్ గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో బుధవారం జాతీయ రహదారిపై ధర్నా నిర్వహించి కెసిఆర్ దిష్ట బొమ్మ దగ్ధం చేశారు. టి.పి.సి.సి అధ్యక్షుడు రేవంత్ రెడ్డి పిలవు మేరకు మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఊసకోయల ప్రకాష్ అధ్యక్షతన ధిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయంపై అక్రమంగా చొరబడి సోదాలు నిర్వహించి ఫర్నీచర్ ద్వంశం చేసినందుకు కెసిఆర్ దిష్టి బొమ్మ దగ్ధం చేసినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే దాడులకు ప్రతి దాడులకు సిద్దంగా ఉండాలని రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎలాంటి పరినామాలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే నైతిక భాద్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాద్యాక్షులు ఒద్దుల సంపత్, గొల్లపల్లి రవిందర్, తాళ్ల పల్లి సంబందం, మాట్ల మొగిలి, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రదాన కార్యదర్శి చిదురాల సురేశ్, మండల మైనారిటీ సెల్ అధ్యక్షుడు షేక్ మౌలానా వలి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు తాళ్లపల్లి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులకు శుభాకాంక్షలు



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గం 22వ డివిజన్‌లోని ఐపిసి క్రీస్తుపురం సంఘం ట్రెజరర్ జన్ను సుధాకర్ రైల్వే కుమార్తె హారీక శ్రీనివాస్‌ల వివాహానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు, డివిజన్ ఇంచార్జ్ మావురపు గీత విజయభాస్కర్ రెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో స్థానిక సంఘ కాపరి, సంఘ పెద్దలు, డివిజన్ నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన స్థానిక కార్పోరేటర్



**పోచమ్మమైదాన్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
గ్రేటర్ వరంగల్ మహానగరం 22వ డివిజన్‌లోని ఐపీసీ క్రీస్తుపురం సంఘం ట్రెజరర్ జన్ను సుధాకర్ రైల్వే కుమార్తె హారిక శ్రీనివాస్‌ల వివాహానికి స్థానిక కార్పోరేటర్ బస్వరాజు కుమారస్వామి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ వివాహ వేడుకల్లో స్థానిక సంఘ కాపరి ఎమ్మెస్ సామ్యేల్ అయ్యగారు, సంఘ పెద్దలు విశ్వాసులు, డివిజన్ నాయకులు, తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.




## సోషల్ మీడియా కార్యాలయంపై దాడులు అప్రజస్వామికం



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14:** హసన్‌పర్తి మండలంలోని కాంగ్రెస్ పార్టీ 66వ డివిజన్ అధ్యక్షుడు కనపర్తి కిరణ్ ఆద్వర్యంలో బుధవారం వరంగల్ కరీంనగర్ జాతీయ రహదారిపై ధర్నా చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సంధర్బంగా కనపర్తి కిరణ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో వర్ధన్నపేట నియోజక వర్గం కాంగ్రెస్ ఇంచార్జి నమిండ్ల శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కార్యాలయంపై అక్రమంగా చొరబడి సోదాలు నిర్వహించి ఫర్నీచర్ ద్వంశం చేసినందుకు రాష్ట్ర టి.పి.పి.సి అధ్యక్షుడు ఇనుముల రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ధర్నా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఇలాంటి ఘటనలు పునరావృతం అయితే దాడులకు ప్రతి దాడులకు సిద్దంగా ఉండాలని రాష్ట్ర స్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఎలాంటి పరినామాలు జరిగినా రాష్ట్ర ప్రభుత్వమే నైతిక భాద్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మహెందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జన్ను రవిందర్, ఆరెల్లి వెంకట్, కోడెల మురళి, సాయిని రామరాజు, బల్సుకూరి శ్రీనివాస్, శీలం రమేష్, ఆమంచ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికులకు శిక్షణా తరగతులు



**మాముసూర్ ప్రభాతవార్త డిసెంబర్14:** ఈ నెల 19,20న కామారెడ్డి జిల్లాలో భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘ సభ్యులకు నిర్వహంచే శిక్షణా తరగతులకు రాష్ట్ర కార్మిక సంఘాల నాయకులు అదిక సంఖ్యలో పాల్గొనాలని బి.ఎన్.ఆర్,కె,ఎస్ రాష్ట్ర ప్రచార కార్యదర్శి వేములకొండ సంపత్ పిలుపునిచ్చారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ బి.ఎన్.ఆర్,కె,ఎస్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు కామల్ల ఐలన్న ఆద్వర్యంలో జరుగుతున్న రాష్ట్ర స్థాయి శిక్షణా తరగతులు భవన నిర్మాణ కార్మికులకు ఎంతో అవగాహన కలిగిస్తాయని. కార్మిక హక్కులను సాదించు కోడానికి ఎంతో అవసరం అవుతాయని అన్నారు. సంఘాల భాద్యతలు, ఎజెండా, తదితర అంశాలపై కార్మికులకు దశ ధిశ నిర్ధేశంతో ముందుకెల్లే విదానాన్ని తెలియ జేయనున్నారని అన్నారు. సంఘ బలోపేతం తో పాటు కార్మికుల విదానాలను ఐక్యతతో సంక్షేమ పథకాలు లబ్దిపొందే విదానాలు తెలుసుకోవచ్చని అన్నారు. రాష్ట్రంలోని ప్రతి జిల్లా నుండి కార్మిక నాయకులు కదలి రావాలని కోరారు.

## ఫవర్ లిఫ్టింగ్ విజేతలకు సన్మానం



**హసన్‌పర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14:** హైద్రాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన పవర్ లిఫ్టింగ్ క్రీడారంగంలో విజయం సాదించిన హసన్‌పర్తి నగరానికి చెందిన క్రీదాకారులు గుండవేణి శ్రుతి ప్రదమ బహుమతి, మౌటం త్రిష ప్రదమ బహుమతి, జిర్ర నాగరాజు ద్వితీయ బహుమతులు గెలుపొందిన సంధర్బంగా వర్ధన్నపేట నియోజక వర్గం మాజీ ఎమ్మెల్యే వరంగల్ బిజెపి అధ్యక్షుడు కొండేటి శ్రీధర్ క్రీదాకారులను సన్మానించి అభినందించారు. ఈ క్రీడాకారుల కోచ్ ఫవర్ లిఫ్టింగ్ సంఘాల కమల్ ను బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కార్పోరేటర్ గురుమూర్తి శివకుమార్ ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో బిజెపి వర్ధన్నపేట నియోజక వర్గ ఇంచార్జి ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, 66వ డివిజన్ అధ్యక్షుడు మేకల హరిశంకర్, యువమోర్చా అధ్యక్షుడు పోలెపాక నిశాంత్, పాల్గొన్నారు.




## పోషకాహార లోపం పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పోషకాహార లోపంగల పిల్లలను పరీక్షించుటకు స్థానిక పట్టణ ప్రాథమిక ఆరోగ్యకేంద్ర వైద్యాధికారి డాక్టర్ కల్పనాదేవి పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాలను ఏసీడీపీవో విక్టోరియా,



ఆరోగ్యసిబ్బందితో కలిసి బుధవారం సందర్శించారు. ఈసందర్భంగా స్థానిక సత్రం కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో ఉపజిల్లా వైద్యా ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ కరుణశ్రీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం డాక్టర్ కరుణశ్రీ పోషకాహార లోపంగల పిల్లల తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇందులో భాగంగా పౌష్టికాహార ప్రాముఖ్యతను తెలియచేశారు. పోషకాహార లోపంతో పిల్లల్లో శారీరక, మానసిక పెరుగుదల లోపిస్తుందని తెలియచేశారు. అనంతరం డాక్టర్ కల్పనాదేవి పోషకాహార లోపం గల పిల్లలకు ఆరోగ్యపరీక్షలు నిర్వహించారు. ఆరోగ్యసిబ్బంది క్రమంతప్పకుండా పిల్లలను పరీక్షించి లోపాలుంటే తదుపరి పరీక్షలకోసం ఆరోగ్యకేంద్రానికి పంపించాలని సూచించారు. కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ కౌన్సిలర్ జూకంటి లక్ష్మీ శ్రీశైలం, సామాజిక ఆరోగ్య అధికారి ఎంఎం.రహమాన్, డీపీహెచ్ఎన్‌వో రమాదేవి, ఏఎన్ఎం అనిత, అంగన్‌వాడీ టీచర్ వేముల స్వర్ణలత, ఆశ వర్కర్లు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా తీర్మాణం

*జనగామ టౌన్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలని తీర్మాణం చేసినట్లు జనగామ పట్టణ బీఆర్ఎస్‌పార్టీ ప్రధాన కార్యదర్శి ఉడుగుల నర్సింహులు తెలిపారు. జనగామ పట్టణంలోని 30వ వార్డులో బూత్‌లెవల్ కమిటీల నిర్మాణంకోసం బీఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ ప్రధాన కార్యదర్శి ఊడుగుల నర్సింహులు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు కళ్యాణలక్ష్మీ, రైతుబంధు, రైతుబీమా, దళితబంధు పెన్షన్లు ఇండ్లు లేనివారికి ఇండ్లు కట్టించుట తదితర సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సమావేశంలో తీర్మాణం చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా బుధవారం ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి వివాహ దినోత్సవం సందర్భంగా శుభాకంక్షలు తెలియచేశారు. సమావేశంలో తిప్పారపు ఆనంద్, మిద్దెపాక లెనిన్, తిప్పారపు విజయ్, గడిపె రాజు, పులిభరత్, బొల్లం సుభాష్, ఉప్పుగల రమేష్, బొట్ల రమేష్, నల్లసాయి, నమిలే శంకర్, మెంట నర్సింగరావు,మ ఆదారపు మరియా, బొల్లం లక్ష్మీ, తిప్పారపు టింకు తదితరుల పాల్గొన్నారు.



## కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో రాస్తారోకో

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

తెలంగాణ కాంగ్రెస్ స్ట్రాటజీ అండ్ సోషల్‌మీడియా వార్‌రూమ్, కాంగ్రెస్ వ్యూహకర్త సునీల్ కార్యాలయంపై పోలీసుల దాడి అలాగే సీజ్‌చేయడం పట్ల నిరసనగా డివిజన్‌కేంద్రంలోని బస్టాండ్ వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు జులుకుంట్ల శిరీష్‌రెడ్డి అధ్యక్షతన రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా శిరీష్‌రెడ్డి మాట్లాడుతూ సోషల్ మీడియా ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాలు, అవినీతిపై ప్రజలకు తెలియచేస్తూ చైతన్యపరుస్తుంటే ఓర్వలేక టీఆర్ఎస్‌ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను అరెస్టుల ద్వారా అణచివేస్తుందని విమర్శించారు. రాబోయేరోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని శిరీష్‌రెడ్డి హెచ్చరించారు. రాస్తారోకో చేస్తున్న వారిని పోలీసులు అరెస్టుచేసి వారి సొంతపూచీకత్తుపై విడుదల చేశారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి చింత ఎల్లయ్య, జిల్లానాయకులు కొలిపాక సతీష్, సాధం గట్టయ్య, కిసాన్‌సెల్ అధ్యక్షులు సింగాపురం వెంకట య్య, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు నలిమెల ఏలియా, ఓబీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల తిరుపతి, నునావత్ సుమన్‌నాయక్, యూత్‌కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఐలపాక శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మారపాక వసంత్, మండలనాయకులు నక్కపాపయ్య, చేపూరి ప్రభాకర్ పాల్గొన్నారు.

### -యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో ధర్నా..:

**పాలకుర్తి..:**

కాంగ్రెస్ వ్యూహకర్తసునీల్ కార్యాలయం పై పోలీసుల దాడి సీజ్‌చేయడంపట్ల నిరసనగా బుధవారం మండలకేంద్రంలోని రాజీవ్‌చౌరస్తాలో ధర్నా, రాస్తారోకో చేశారు. ఈసందర్భంగా మండల యూత్ అధ్యక్షుడు ఎం.హరీష్ బైరు భార్గవ్ మాట్లాడుతూ ప్రశ్నించే గొంతుకను అరెస్టుల ద్వారా అణచివేస్తుంటే రాబోయే రోజుల్లో కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. అరెస్టుచేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో కారుపోతుల శ్రీనివాస్, భాసనకర్, మహేష్, నీరటి చంద్రయ్య, శ్రీకాంత్, బత్తిని అశోక్, గడ్డం బాబు, శ్రావణ్‌కుమార్, ఉపసర్పంచ్ బోడ మహేందర్, రాజు, ప్రశాంత్, గణేష్, అనిల్, రమేష్ పాల్గొన్నారు.



## డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న తహసీల్దార్‌పై చర్యలు తీసుకోవాలి

### -కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు వినతి

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

అర్హులైన దళిత, మైనార్టీ, ఒంటరి మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వనంటున్న లింగాలఘణపురం తహసీల్దార్‌పై చర్యలు తీసుకుని బాధితులకు న్యాయం చేయాలని కేవీపీఎస్ జనగామ జిల్లా ఉపాధ్యక్షురాలు పల్లెర్ల లలిత అన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ఏవోకు బుధవారం వినతిపత్రం అందచేశారు. ఈసందర్భంగా లలిత మాట్లాడుతూ లింగాలఘణపురం మండలం కళ్లెం గ్రామంలో డబుల్‌బెడ్‌రూం ఇండ్ల జాబితాలో పేరు ఉన్నా కూడా తహసీల్దార్ నీకు అధికారం లేదు నువ్వు అడగకూడదు ఒంటరి మహిళలకు ఇండ్లు ఇవ్వాలా అని, ఏం చేసుకుంటావో చేసుకో అని తహసీల్దార్ దుర్భాషలాడడం విచారకరమన్నారు. కూలీపనిచేసుకుంటు జీవనం కొనసాగిస్తున్న ఒంటరి మహిళలకు ఇండ్లు వద్దా అని ప్రశ్నించారు. మహిళలను గౌరవంగా చూడాల్సిన అధికారి మహిళలపట్ల అనుచిత వ్యాఖ్యలు చేయడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా తహసీల్దార్ మాటలను వెనక్కి తీసుకోవాలని మహిళలకు వెంటనే క్షమాపణ చెపిప ఆ మహిళలకు డబుల్‌బెడ్‌రూం ఇండ్లు ఇవ్వాలని వారు డిమాండ్‌చేశారు. లేనియెడల కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మబ్బు ఉప్పలయ్య, మేడ శోభ, దుక్కిపాటి మేరీ, ఎండి అతియ సుల్తానా తదితరులు పాల్గొన్నారు.



## ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పాదయాత్ర.. ధర్నా

*లింగాలఘణపురం, డిసెంబరు14 ప్రభాతవార్త :*

ఇండ్లు, ఇండ్ల స్థలాలకోసం పెద్దఎత్తున లింగాలఘణపురం మండలం కుందారం క్రాస్‌రోడ్డునుంచి జనగామ జిల్లాకలెక్టర్ కార్యాలయం వరకు బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ పాదయాత్ర, ధర్నా కారక్రమానికి వ్యవసాయ కారినమక సంఘం జిల్లా అధ్యక్షులు సింగారపు రమేష్ అధ్యక్షత వహించగా ప్రజాసంఘాల పోరాట వేదిక రాష్ట్ర నాయకులు ఎండి.అబ్బాస్, వ్యవసాయ కార్మికసంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బి.ప్రసాద్ ముఖ్య అతిథులుగా వారు పాల్గొని మాట్లాడుతూ పేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదని వారు ఈసందర్భంగా హెచ్చరించారు. ప్రభుత్వ భూములను కాపాడడంలో భాగంగా నిరుపేదలు చేస్తున్న భూమి, ఇళ్లస్థలాల పోరాటం చట్టవ్యతిరేకమైంది కాదని, ఇది రాజ్యాంగబద్ధమైన పోరాటమని వారన్నారు. ప్రభుత్వాలు ప్రజలకు చేసిన వాగ్ధానాన్ని మరిచిపోవడం మూలంగానే ప్రజలు ప్రత్యక్ష పోరాటంలోకి వస్తున్నారని, ఇప్పటికే జిల్లాలో రాష్ట్ర వ్యాప్తంగా వందలాది ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని, పోగా మిగిలినటువంటి భూములను దక్కించుకోవడం కోసం పేదలు చేస్తున్న ఈ న్యాయమైన పోరాటానికి చట్టబద్ధత ఉండదని వారు గుర్తుచేశారు. ప్రభుత్వాలే గనక ఇచ్చిన వాగ్ధానాన్ని నిలబెట్టుకుంటే పేదలకు ఈ దుస్థితి వచ్చేది కాదన్నారు. జిల్లాలోని నెల్లుట్ల -పటేల్‌గూడెం, చిలుకూరు మండలంలోని రాజవరం గ్రామంలో పేదలు చేస్తున్న పోరాటాన్ని గుర్తించాలని, వారికి అట్టి భూమిలో ఇంటి స్థలం పట్టాలు ఇవ్వాలని వారు అధికారులను డిమాండ్‌చేశారు. ఈసందర్భంగా ఆర్డీవో మధుమోహన్ మాట్లాడుతూ అది ప్రభుత్వ భూమేనని, పై అధికారులతో మాట్లాడి పేదలకు ఇస్తామని అన్నారు. ధర్నా అనంతరం వ్యవసాయ కార్మికసంఘం నాయకులు పేదల తరుపున ఇచ్చిన వినతిపత్రాన్ని కలెక్టర్ తరుపున జనగామ ఆర్డీవోకు అందచేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మికసంఘం జిల్లా కార్యదర్శి ఏదునూరి వెంకట్రాజం, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోటి దేవదానం, బొట్లశేఖర్, నాయకులు గంగాపురం మహేందర్, కుమార్, ఉపేందర్, ప్రజాసంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## జలశుద్ధి కేంద్రానికి శంకుస్థాపన

*పాలకుర్తి డిసెంబరు14 ప్రభాతవార్త :*

విద్యార్థులకు ఆరోగ్యకరమైన తాగునీరు అందించాలనే సదుద్దేశంతో మండలకేంద్రంలోని ఉన్నత పాఠశాలలో పూర్వ విద్యార్థులు 1994బ్యాచ్ మిత్రులు 1లక్ష రూపాయల ఆర్థికసాయంతో చేపట్టి జలశుద్ధికేంద్రానికి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ తాము చదువుకున్న పాఠశాలకు తమవంతు సహకారం అందించాలనే ఉద్దేశంతో 1994బ్యాచ్ పూర్వ విద్యార్థులందరు కలిసి తమంతు సహాయం చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వీరమనేని వెంకటేశ్వరరావు, సిహెచ్.శ్రీనివాస్, మామిండ్ల సోంమల్లు, నాగరాజు, డీవీఆర్‌శర్మ, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.






## కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా కొట్టె శ్రీహరి

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా గారెపల్లి గ్రామానికి చెందిన సీనీయర్ కాంగ్రెస్ నాయకులు కొట్టె శ్రీహరి నియమితులయ్యారు. ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కొట్టె శ్రీహరిని కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధిగా నియమించినట్లు వెల్లడించారు. ఈమేరకు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్యల ఆధ్వర్యంలో నియామకపు ఉత్తర్వులను జారీ చేశారు. నియామకానికి కృషి చేసిన దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, శ్రీనుబాబుతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్యలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. టిపిసి రాష్ట్ర మహిళా కార్యదర్శి అంగోత్ సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, శంకరాంపల్లి, వీరాపూర్ సర్పంచ్‌లు అంగజాల అశోక్ కుమార్, వేమునూరి రమేష్ రెడ్డి, మాజీ ఎంపిటీసీలు కొసరి భాస్కర్, కుమ్మరి అశోక్, నాయకులు చీర్ల తిరుపతి రెడ్డి, సత్యనారాయణ,రాజబాపు తదితరులు ఉన్నారు.

## సిఐ రంజిత్ రావును కలిసిన కొయ్యూర్ నూతన ఎస్ఐ నరేష్

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



కాటారం సర్కిల్ పరిధిలోని కొయ్యూర్ నూతన ఎస్ఐగా పదవి బాధ్యతలు చేపట్టనున్న ఎస్ఐ వి.నరేష్ కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావును బుధవారం మార్యద పూర్వకంగా పైల మొక్కను అందజేసి కలుసుకున్నారు. మహదేవపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలోని కాళేశ్వరం ఎస్ఐ-2గా విధులు నిర్వర్తించిన ఎస్ఐ నరేష్ ఇటీవల జిల్లా ఎస్పి జే.సురేందర్ రెడ్డి ఎస్ఐలను బదిలీ చేసి ఉత్తర్వులు జారీ చేయగా కొయ్యూర్ ఎస్ఐ నరేష్ నియమితులయ్యారు. ఇది వరకు కొయ్యూర్‌లో ఎస్ఐగా విధులు నిర్వర్తించిన సత్యనారాయణ, ప్రశాంత్‌లు భూపాలపల్లికి బదిలీ అయ్యారు.

## కస్తూరిభా విద్యార్థులకు బెడ్ షీట్‌ల పంపిణీ

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలోని కస్తూరిభా పాఠశాల విద్యార్థులకు బుధవారం సిఎంఓ కిషన్ రావు చేతుల మీదుగా బెడ్ షీట్లు, బ్లాంకెట్స్‌లను పంపిణీ చేసినట్లు కస్తూరిభా ప్రిన్సిపాల్ చల్ల సునీత తెలిపారు. ఈమేరకు కిషన్ రావు పాఠశాల రికార్డులను, పరిసరాలను క్షుణ్ణంగా తనికీ చేసి పలు సూచనలు చేశారు. అదేవిధంగా మండలంలోని గంగారం మోడల్ పాఠశాలను తనికీ చేసి విద్యాబోధన స్థితిగతులపై ఆరా తీశారు. ఈకార్యక్రమంలో కస్తూరిభా, మోడల్ పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ తల్లి సంవత్సరీకంలో పాల్గొన్న తోట జనార్ధన్

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాటారం గ్రామపంచాయతీ ఉపసర్పంచ్ నాయిని శ్రీనివాస్ తల్లి నాయిని దుర్గమ్మ సంవత్సరీక కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు, కాటారం ఎంపిటీసీ-2 తోట జనార్ధన్ పాల్గొని పరామర్శించారు. ఈపరామర్శలో వార్డు మెంబర్‌ల సంఘం అధ్యక్షుడు బుర్ర లక్ష్మయ్య, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బొమ్మ మల్లారెడ్డి, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలు పాటించని పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ బొడ్డు కిషోర్**

మల్హర్‌రావు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



ప్రభుత్వ నిబంధనలను పాటించకుండా, జీఓలకు విరుద్ధంగా నడిపిస్తున్న కొయ్యూర్‌లోని విశ్వదీప్తి ప్రయివేటు పాఠశాలతో పాటు మండలంలో ఉన్న ప్రయివేటు పాఠశాలలను విద్యాశాఖ అధికారులు తనిఖీలు చేపట్టి వెంటనే చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా జాయింట్ సెక్రటరీ బొడ్డు కిషోర్ డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రభుత్వ జీఓలు 91, 42, 1, 41నిబంధనలు తుంగలో తొక్కుతూ ధనార్జనే ధ్యేయంగా విశ్వదీప్తి ప్రయివేటు పాఠశాలలు అధిక వసూలు చేస్తూ అడ్డుఅదుపు లేకుండా దోచుకుంటున్నారని విద్యాసంవత్సరానికి సంబంధించిన పాఠశాలల ఫీజుల వివరాలను ప్రభుత్వ ఆదేశాలు జారీ ప్రకారం నిర్ణయించిన విధంగా నోటీసు బోర్డుపై పెట్టాలని ఉన్న అవి పాటించకుండా ప్రభుత్వ నిబంధనలను పెడచెవిన పెడుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నట్లుగా మండిపడ్డారు. పాఠశాలలో మౌళిక వసతులు కలిపంచకపోవడంతో విద్యార్థులు తాగనీటిని బాటిళ్లలో తెచ్చుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. గత మూడు సంవత్సరాల క్రితం పాఠశాలను వేరొక భవనంలోకి మార్చిన నేపథ్యంలో భవనానికి సిఫ్టింగ్ అనుమతులు లేకుండానే నడిపిస్తున్నట్లుగా తెలిపారు. అర్హులైన ఉపాధ్యాయుల జాబితా నోటీస్ బోర్డుపై, పాఠశాల భవనం, లీజ్ డీడన, అగ్రిమెంట్ ఎన్ని సంవత్సరాలు ఉందో చెప్పాలని ప్రశ్నించారు. రెండు అంతస్థులకు ఫైర్ సూప్తి లేకుండానే నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారని, ఇప్పటికైనా విద్యాశాఖ అధికారులు పాఠశాలపై తనిఖీలు చేపట్టి చర్యలు చేపట్టి నిబంధనలు పాటించని పాఠశాల అనుమతులు రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఓపాఠశాలలో నైతే అసలు మొత్తమే మరుగుదొడ్లు లేక ఉపాధ్యాయులు, విద్యార్థులు అరిగోస పడుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో బొడ్డు శ్యామ్, మామిడి అజయ్, గాజుల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో ఉత్తమ పురస్కారాలు

కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త

కాటారం మండలకేంద్రంలో సహ చట్టం రక్షణ వేదిక ఆధ్వర్యంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగులకు వారి వారి శాఖలో వారి పని విధానాన్ని గుర్తించి వారికి ఉత్తమ పురస్కారాలు అందజేయడం జరిగిందని సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చలరల్పల్లి వెంకటేశ్వర్లు బుధవారం తెలిపారు. ఈపురస్కారాలల్లో చింతకాని పంచాయతీ కార్యదర్శి బీరెల్లి కరుణాకర్, ప్రభుత్వ ఉపాధ్యాయులు పసుల శంకర్, మల్హర్ మండల ఏఈఓ మనీషా, ఏఎన్ఎం శారధ, ఆశా వర్కర్ సునీతలకు పురస్కారాలను అందజేయడం జరిగినట్లు తెలిపారు. ఈసందర్భంగా ముఖ్య అతిథులు పరచు కోదండరాం, సుంకరి ప్రశాంత్‌లు మాట్లాడుతూ..సహ చట్టం రక్షణ వేదిక ద్వారా అనేక కార్యక్రమాలను చేపడుతునట్లుఉలన తెలిపారు. అవినీతి అంతమొందించడమే సంస్థ లక్ష్యమని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో సహ చట్టం రక్షణ వేదిక జిల్లా అధ్యక్షులు చర్లపల్లి వెంకటేశ్వర్లు గౌడ్, డివిజన్ అధ్యక్షుడు నారమల్ల సారయ్య, కాటారం మండల అధ్యక్షుడు బొడ్డు అరుణ్ కుమార్, మహాముత్తారం మండల అధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా సభ్యులు దుప్పటి ప్రవీణ్, విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## గృహ ప్రవేశానికి హాజరైన ఎమ్మెల్యే దుద్దిళ్ల

మల్హర్‌రావు, డిసెంబర్ 14, ప్రభాతవార్త



జెడ్పీటీసీ ఐత కోమల-రాజిరెడ్డిల నూతన గృహ ప్రవేశ కార్యక్రమానికి బుధవారం ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హాజరై శుభాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వారివెంట డిసిసి అధ్యక్షుడు ప్రకాష్ రెడ్డి, ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావె, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బడితెల రాజయ్య, ఎస్సీ సెల జిల్లా అధ్యక్షుడు దండు రమేష్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఇందారపు శివ కుమార్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గడ్డం క్రాంతి, నాయకులు శనిగల శ్రావన్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

మహాముత్తారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



మండలంలోని కనుకునూర్ గ్రామానికి చెందిన రేగ చెన్నయ్య ఇటీవల మృతి చెందాడు. కాగా పెద్దకర్మ కార్యక్రమంలో భాగంగా మృతుని కుటీంబీకులను కాంగ్రెస్ నాయకులు పరామర్శించి ఓదర్చారు. ఈపరామర్శలో ఎంపిటీసీ తోలం వెంకటేష్, దుర్గయ్య, పులిసె రాజు, రేగ మధూకర్, రేగ విజయ్, పంగ దేవేందర్ తదితరులు ఉన్నారు.

# కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజాగ్రహం తప్పదు

**-కాంగ్రెస్ ఆధ్వర్యంలో కాటారం కూడలిలో ధర్నా, రాస్తారోకో**

**-దాడులకు పూనుకోవడం సరైంది కాదని హితవు**


కాటారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త



కేసిఆర్ ప్రభుత్వానికి ప్రజాగ్రహం తప్పదని నిరసిస్తూ కాటారం మండలకేంద్రంలోని ప్రధాన కూడలిలలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపిపి పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో రాస్తారోకో, ధర్నాను బుధవారం నిర్వహించారు. కాంగ్రెస్ వార్ రూమ్ దాడిపై నిరసిస్తూ ప్రజాగ్రహానికి గురికాక తప్పదని కేసిఆర్‌ను, బిఆర్ఎస్ ప్రభుత్వాపై మండిపడ్డారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..కాంగ్రెస్ వ్యూహకర్త కార్యాలయంపై పోలీసు దాడి, సీజ్ చేయడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా ఈవిషయాలలో పోలీసుల పెత్తనం ఏంటని నిలదీశారు. ప్రజా వ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెల్తుంటే పోలీసులు ఇలాంటి ఘటనలకు పూనుకోవడం సరైంది కాదని అన్నారు. కేసిఆర్ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేఖత పెరుగుతుందని, రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందనే భయంతోనే అధికార పార్టీ ఇలాంటి దాడులకు పాల్పడుతుందని అన్నారు. ఈధర్నాలో వారితో పాటు టిపిసిసి రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి, మాజీ జెడ్పీటీసీ అంగోత్ సుగుణ, డిసిసి ప్రధాన కార్యదర్శి కుంభం స్వప్న రెడ్డి, చిదినేపల్లి ఎంపిటీసీ మహేష్ రవీందర్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల మహిళ అధ్యక్షురాలు, ఎంపిటీసీ జాడీ మహేశ్వరి-రమేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధికార ప్రతినిధి కొట్టె శ్రీహరి, యూత్ కాంగ్రెస్ డివిజన్ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్, నాయకులు గద్దల రమేష్, గడ్డం కొమురయ్య, కుమ్మరి అశోక్, రఘునందన్, కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంకు హాజరైన గండ్ర దంపతులు

**భూపాలపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
న్యూఢిల్లీలోని సర్దార్ పటేల్ రోడ్డులో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన రాజశ్యామల హోమం, నవ చండీయాగం పూజకు భూపాలపల్లి ఎంఎల్ఏ గండ్ర వెంకటరమణారెడ్డి దంపతులు హాజరయ్యారు. అదే విధంగా బిఆర్ఎస్ జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్, జిల్లా రైతు బందు సమితి అద్యక్షుడు హింగే మహేందర్ పాల్గొన్నారు.



జయశంకర్ వార్త
భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## కొనుగోలు కేంద్రాల పరిశీలన



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
భూపాలపల్లి మండలంలోని పీఏసిఎస్ జంగేడు ఆద్వర్యంలో నడుస్తుననన వరి దాన్యం కొనుగోలు కేంద్రాలను బుధవారం పీఏసిఎస్ చైర్మన్ మేకల సంపత్ పరిశీలించారు. మండలంలోని నందిగామ, దీక్షకుంట, గొల్లబుద్దారం గ్రామాల్లో గల వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్‌లు కౌటం లక్ష్మయ్య, గౌడ మహేష్, మరాటి బిక్షపతి, కొత్తపల్లి మొగిలి పాల్గొన్నారు.

## జేపవోలకు ఇంటారాక్టివ్ ట్రేనింగ్

**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
విద్యుత్ భవన్‌లో బుదవారం ఆపరేటర్స్, ఎంఆర్‌టి డివిజన్‌లలో పనిచేస్తులకు జెఏవోలకు ఇంటారాక్టివ్ ట్రేనింగ్‌ను కార్యక్రమాన్ని చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ అన్నమనేని గోపాల్‌రావు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆర్థికంగా నిలదొక్కుకున్నప్పుడే కంపెని అభివృద్ధిలో ముందుకు వెళుతుందని అన్నారు. విద్యుత్ ప్రతి ఒక్కకిరికి ప్రధాన అవసరంగా మారిందని వినియోగారులు 24/7 సేవలందించాలని, కంపెని, విజన్, మిషన్, తగ్గట్లుగా పనిచేయాలన్నారు. వినియోగదారు లకు మెరుగైన సేవలు అందిస్తూ బెస్ట్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీగా నిలపాలని అన్నారు. ఈ కార్య క్రమంలో డైరెక్టర్ బి. వెంకటేశ్వరరావు, ఇం చార్జి డైరెక్టర్ వి. తిరుపతిరెడ్డి, సీజీయం రవీంధ్రనాథ్, జీయంలు దేవేందర్, వేణుబాబు, సత్యనారాయణ, వెంకట కృష్ణ, ఉపేందర్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.





## ఆర్.టి.ఐ మండల ఉపాద్యాక్షులుగా రేసు మధు

**వేలేర్ ప్రభాతవార్త డిసెంబర్ 14:**
సమాచార హక్కు చట్టం పరిరక్షణ కమిటి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు కుర్స పల్లి హరీష్ ఏర్పాటు చేసిన మండల కమిటీల్లో ఆర్.టి.ఐ మండల ఉపాద్యాక్షులుగా రేసు మధును నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సంధర్బంగా రేసు మధు మాట్లాడుతూ అవినీతి నిర్మూనించుటకు సమాచార హక్కు చట్టం బలోపేతం చేయుటకు అవగాహన కారనక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యం చేయాలని అన్నారు. అందుకు తమ వంతు కృషి ఎల్లవేలలా ఉంటుందని ఈ ఎన్నికకు సహాకరించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



## మృతుని కుటుంబానికి బియ్యం అందజేత



**ఎల్కతుర్తి ప్రభాతవార్త డిసెంబర్ 14:**
మండలంలోని దామెర గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుల ఆద్వర్యంలో ఇటీవల మరణించిన కార్యకర్త నాగేశ్వర్ రావు కుమారుడు రాజు ప్రమాదావాశాత్తు మరణించగా వారి కుటుంబానికి 50కిలోల బియ్యాన్ని అందజేసి వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు. ఈ సంధర్బంగా వారు మాట్లాడుతూ స్థానిక ఎమ్మెల్యే ఉడుతల సతీష్ ఆదేశాల మేరకు రాజు కుటుంబాన్ని పరమార్శించి వారి కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు సాతూరి చంద్రమౌలి, ఉపాద్యాక్షుడు ఎడ్ల మహెందర్ రెడ్డి, రొడ్డ లింగన్న, ఎంపిటిసి రజిని వెంకన్న, సీనియర్ నాయకులు రవిందర్ రెడ్డి, మోరె బాబురావు, సోషల్ బ్యాంక్ డైరుక్టర్ సమ్మయ్య, బరిదుల రాజిరెడ్డి, గుండా ప్రతాప్ రెడ్డి, బండకొట్టే ఎల్లయ్య, గొర్రె రాజేశ్వర్ రావు, సాతూర్ శంకర్, ఎండి కమ్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు చైతన్య యాత్ర విజయవంతం చేయండి




**ప్రభాతవార్త ప్రతినిధి- హన్మకొండ:**
తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపు కుల బాంధవుల ఐక్యత కోసం మున్నూరు కాపు గర్జనను హైదరాబాద్ నడిబొడ్డున నిర్వహించనున్నట్లు ముకాస రాష్ట్ర అద్యక్షులు డాక్టర్ కొండ దేవయ్య తెలిపారు. హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో బుదవారం ఆయన విలేకరులతో సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో పెద్ద సంఖ్యలో ఉన్న మున్నూరు కాపులకు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా న్యాయం జరగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్నూరు కాపుల మక్కుల సాధన కోసం మున్నూరు కాపు గర్జను హైదరాబాద్ నడిబొడ్డున రెండు లక్షల మందితో నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 19న వేములవాడ మొదటి మీటింగ్ నియోజకవర్గంలో కార్యక్రమం వేములవాడ పట్టణంలో మున్నూరు కాపు సత్రంలో ఏర్పాటు చేశామని తెలిపారు. మున్నురు కాపుకు న్యాయం జరిగేంత వరకు పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం రాష్ట్ర అద్యక్షులు కొత్త లక్ష్మణ్‌పటేల్, బండి కుమారస్వామి, కటకం పెంటయ్య, పోతు కుమారస్వామి, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## సెక్యూరిటి ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



**భూపాలపల్లి, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
సింగరేణి సెక్యూరిటి విభాగంలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య డిమాండ్ చేశారు. బుధవారం సింగరేణి సెక్యూరిటి ఆఫీసర్ ఎండి షరీఫ్‌కు వినతి పత్రంను అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్యూరిటి గార్డులకు అవసరం వచ్చినప్పుడు ప్లేడే, రెస్టులు ఉండగా అవకాశం లేకుండా పోయిందని, ఇతర అవసరాలకు వెల్లినప్పుడు మరో షిప్టుకు అవకాశం ఉండగా నేడు లేకుండా పోయిందని అన్నారు. గతంలో మాదిరిగా పాత పద్దతిని కొనసాగించాలని కోరారు. సింగరేణి సంస్థ ఆస్తుల పరిరక్షణలో నిరంతరం పనిచేస్తున్న వారికి వారి సమస్యలను యాజమాన్యం పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు అండెం రఘుపతిరెడ్డి, బానోతు రాములు, వేణుగోపాల్, సజ్జనపు అశోక్, బండి శ్రీనివాస్, గట్టురాజు, సుందరగిరి భాస్కర్ పాల్గొన్నారు.

## కాంగ్రేస్ ఆద్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం



**భూపాలపల్లిరూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
కాంగ్రేస్ రాజకీయ వ్యూహకర్త సునిల్ కార్యాలయంలో పోలీసుల సోధాలను ఖండిస్తూ జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో బుధవారం ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు చేపట్టిన ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు చల్లూరి మదు, కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, ఐఎన్‌టియుసి బ్రాంచీ వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య, కూనమల్ల రాజన్న, పోనకంటి శ్రీనివాస్, అంబాల శ్రీనివాస్, కంచర్ల సదానందం, రమణాచారి, రాములు నాయక్, తోట రంజిత్, హఫీజ్, అజ్మీర తిరుపతి, మట్టేవాడ సురేష్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

## లక్ష్య కార్యక్రమాన్ని పరిశీలించిన అధికారులు

**నర్సంపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త**
రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ప్రవేశపెట్టిన లక్ష్య కార్యక్రమ అమలు తీరును జాతీయ అధికారులు బుదవారం పరిశీలించారు. మహారాష్ట్ర నుంచి గాయత్రి, తమిళనాడు రాష్ట్రం నుంచి శశికళ అనే వైద్యాధికారులు స్థానిక సివిల్ ఆసుపత్రిని సందర్శించి రోగులకు అందుతున్న వైద్య సేవలు రికార్డులు, రిజిస్టర్ల నమోదు, డాక్టర్లు, స్టాఫు నర్సుల సేవలు, ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ గోపాల్, డాక్టర్ మనోజ్‌లాల్, పూర్ణిమ, నవత, శృతి, సిబ్బంది పాల్గొన్నారు.



## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

### - ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మె

*మహబూబాబాద్ అగ్రికల్చర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

అనేక సంవత్సరాలుగా సివిల్ సప్లైలో హమాలీ కార్మికులుగా పనిచేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్, సివిల్ సప్లై హమాలీ కార్మికుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వంకాయలపాటి జకరయ్యలు అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణలో సివిల్ సప్లై కార్యాలయం ముందు ఏఐటియుసి ఆధ్వర్యంలో నిరవధిక సమ్మెను చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులకు గతంలో ఎగుమతి, దిగుమతి ధరలు పెంచుతున్నామని చెప్పిన ప్రభుత్వం కార్మికులను శ్రమదోపిడీకి గురి చేస్తుందని, పెంచిన ధరలను అమలు చేయకుండా నిర్లక్ష్యం చూపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో కార్మికులు లక్ష్మీ నారాయణ, యాకూబ్, నర్సయ్య, ప్రభాకర్, వెంకన్న, తిరుపతి, నాగేశ్వరరావు, సతీష్, భూమయ్య, అశోక్, సాయి,పాల్గొన్నారు.




## గుండెపోటుతో ప్రభుత్వ ఉపాధ్యాయుడు మృతి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

గుండెపోటుతో జిల్లా కేంద్రంలోని మోడల్ స్కూల్ ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పనిచేస్తున్న తేజావత్ దస్రు నాయక్ మృతి చెందడం బాధాకరమని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు అన్నారు. బుధవారం ప్రభుత్వాసుపత్రిలో ఉన్న మృతదేహంపై ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాయకులు పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమలో జిల్లా అధ్యక్షులు చాగంటి ప్రభాకర్, టిఎస్జీవోస్ జిల్లా అధ్యక్షులు వడ్డెబోయిన శ్రీనివాస్, ఉపాధ్యాయులు గుగులోతు దేవ్‌సింగ్, బానోత్ హుస్సేన్ నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. రాజు, వెంకన్న, రోశయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

**.......... పిఆర్టీయు ఆధ్వర్యంలో**

ప్రభుత్వ ఉపాధ్యాయుడు దస్రు నాయక్ గుండెపోటుతో మృతి చెందడం బాధాకరమని పిఆర్టీయు జిల్లా అధ్యక్షులు సంక బద్రీ నారాయణ అన్నారు. దస్రు నాయక్ కుటుంబ సభ్యులను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.



## దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలి

### - యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

ఉపాధ్యాయులకు సంబంధించిన అక్టోబర్, నవంబర్ నెలల వేతనాలతో పాటు దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న వేతనాలను విడుదల చేయాలని యుటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో మురళికృష్ణ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధనిక రాష్ట్రం అని గొప్పలు చెప్పుకోవడమే కాని గత రెండు సం॥లుగా వేతనాలు ప్రతి నెల మొదటి తేదీన ఇచ్చే పరిస్థితి లేదని ఎద్దేవా చేశారు. సప్లిమెంటరీ బిల్లులు, సెలవుల వేతనాలు, జిపిఎఫ్, మెడికల్ రియంబర్స్‌మెంట్, బకాయిలు, విశ్రాంత ఉపాధ్యాయులకు సంబంధించిన బిల్లుల ఆమోదం పొంది నెలలు గడుస్తున్నా విడుదల కావడంలో నిర్లక్ష్యం జరుగుతుందన్నారు. ఈ నెల 18న జిల్లాలోని గార్ల మండల కేంద్రంలో జరిగే సంఘ 4వ మహాసభలకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి యాకూబ్, మల్లారెడ్డి, శ్రీనివాస్, రమేష్, నాగమల్లయ్య, స్వప్న, వెంకటేశ్వర్లు, భద్రు, వివేక్, భిక్షపతి, తదితరులు పాల్గొన్నారు. .



## యువతకు హెచ్చరిక

### - యువత తొందరపడి చెడు మార్గాలను ఎంచుకోవద్దు

### - పట్టణ సిఐ సతీష్

*మహబూబాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

జిల్లా కేంద్రంలోని కొత్తగూడెంకు చెందిన తెల్లబోయిన పవన్ కుమార్ అతని స్నేహితుడితో కలిసి తొర్రూరులో ఈ నెల 12వ తారీఖున వివాహ వేడుక వీడియో కవరేజ్ కొరకు వచ్చి కార్యక్రమం అయిపోయిన తర్వాత రాత్రి ఆటోకోసం బస్టాండు దగ్గరు ఎదురు చూస్తుండగా ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు వచ్చిన అతనిని కొట్టి వారి దగ్గర ఉన్న సెల్‌ఫోన్ గుంజుకొని పారిపోయారు. ఈ విషయమై మహబూబాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి బస్టాండు దగ్గర ఉన్న సిసి కెమెరాల ఆధారంగా నిందితులను పట్టుకొని బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా సిఐ సతీష్ మాట్లాడుతూ యువత తొందరపడి చిన్న చిన్న నేరాలకు గురై కేసు నమోదైతే ప్రభుత్వ ఉద్యోగాలకు, ఇతర దేశాలకు వెళ్లుటకు అడ్డంకిగా మారుతుందన్నారు. కావున యువత చెడు మార్గంలో పయనించకుండా మంచి మార్గంలో నడిచి కన్న తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చే విధంగా నడుచుకోవాలన్నారు. అదేవిధంగా పిల్లలు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు ఎటు వెళుతున్నారో, వారు ఏ మార్గంలో పయనిస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు పర్యవేక్షిస్తే ఎలాంటి నేరములు జరగకుండా చూడవలసిన బాధ్యత తమ పైననే ఉందన్నారు.




## మిర్చి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

*మహబూబాబాద్ రూరల్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

రైతు సాగు చేసిన మిర్చి పంట తామర పురుగుతో పూర్తిగా నష్టపోతున్నారని ప్రభుత్వం నష్టపోయిన రైతులను ఆదుకోవాలని, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దేశెట్టి రామచంద్రయ్య అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో రైతులతో కలిసి సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందచేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర ప్రభుత్వం కల్పించాలని, మొక్కజొన్నతో పాటు ఇతర పంటలను నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి కనీస మద్దతు ధర కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బానోత్ నర్సింహా, సోమయ్య, గుజ్జు దేవేందర్, ఎస్‌కె. తాజ్‌పాషా, సోమిరెడ్డి, రంగారావు, దర్గయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.




## మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## బిసిలకు దామాష పద్దతిన రిజిస్ట్రేషన్లు పెంచాలి

### - బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

*మహబూబాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

రాష్ట్రంలో 60 శాతం ఉన్న బిసిలకు జనాభా దామాష పద్దతిన రిజిస్ట్రేషన్లు పెంచాలని బిసి సంక్షేమ సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలో జిల్లా అధ్యక్షులు గుండగాని వేణు ఆధ్వర్యంలో తలపెట్టిన బిసి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థి యువజన పోరుయాత్ర సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల విద్యార్థుల బోధన రుసుము బకాయిలు అందక విద్యార్థుల చదువుకు తీవ్ర ఇబ్బందులు ఏర్పడుతున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ విద్యాలయాలకు అనుమతులు ఇచ్చి విద్యను వ్యాపారంగా మార్చి ఫీజుల పేరుతో దోపిడీకి పాల్పడుతున్నారి ఆరోపించారు. సకల జనుల సర్వే ప్రకారం రాష్ట్రంలో కేవలం 7.5 శాతం ఉన్న అగ్రవర్గాల వారికి 10 శాతం రిజర్వేషన్లు ఎలా కల్పిస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చందా గోపి, జిల్లా ప్రధాన కార్యదర్శి గట్టు ప్రభాకర్, రామరాజు ఉపేందర్, చెన్నూరి విజయ లక్ష్మి, వినోద్, స్రవంతి, వీరన్న చలమల్ల నరేష్, సాయి, నరేష్, యూత్ నాయకులు, పాల్గొన్నారు.



## రైతులను ఇబ్బందులు పెడుతున్న రియల్ ఎస్టేట్ వ్యాపారులు

*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

వ్యవసాయ భూములలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తూ భూములను అమ్మకాలు జరపని రియల్ ఎస్టేట్ వ్యాపారులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని సిపిఐ జిల్లా కమిటీ సభ్యులు నర్రా శ్రావణ్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మున్సిపాటిటీ పరిధిలో జామండ్ల పల్లిలో రియల్ ఎస్టేలట్ వ్యాపారితో ఇబ్బందులు పడుతున్న బస్వా రాములు, నిమ్మ రవి, నాగన్న, ప్రభాకర్, భారతమ్మ, రాజయ్య, ఇతర రైతులను పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు వంకాయల పాటి చిరంజీవి, రైతులు, పాల్గొన్నారు.



## టెలికాం అడ్వయిజరీ కమిటీ ఎన్నిక

*మహబూబాబాద్, డిసెంబర్ 14, ప్రభాతవార్త:*

టెలికాం అడ్వయిజరీ కమిటీ సభ్యునిగా మహబూబాబాద్ పట్టణానికి చెందిన రాహుల్ నాయుడు బుధవారం నియామకమయ్యారు. ఈ మేరకు బిఎస్ఎన్ఎల్ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. రాహుల్ నాయుడు జనవరి 2024 వరకు ఈ పదవిలో కొనసాగుతారు. ఈ సందర్భంగా రాహుల్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన మహబూబాబాద్ పార్లమెంటు సభ్యురాలు మాలోత్ కవి, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## మండల వాసి తిలక్‌కు సన్మానం

నెల్లికుదురు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

మండలంలోని నైనాల గ్రామానికి చెందిన పెరుమాండ్ల తిలక్‌బాబును



హైద్రబాద్ సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన కల్లుగీత కార్మీక సంఘం 65వ వార్షికోత్సవ సందర్భంగా ఘనంగా సన్మానించినట్లు మండల అధ్యక్షులు రాగిపెల్లి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....కల్లుగీత కార్మీక సంఘం ఆవిర్భవించి 65సంవత్సరాలైన సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో మండలంలోని నైనాల గ్రామానికి చెందిన క్రీ.శే పెరుమాండ్ల జగన్నాథం కల్లుగీత కార్మీకసంఘం వ్యవస్థాపనలో కీలకపాత్ర పోషించి అమరులైన నేపధ్యంలో ఆయన కుమారుడు పెరుమాండ్ల తిలక్‌బాబును సన్మానించారన్నారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణ, సమ్మయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ సూపర్‌వైజర్‌ను మార్చాలి

నెల్లికుదురు, డిసెంబర్ 14, ప్రభాతవార్త

గత 12 సంవత్సరాలుగా నెల్లికుదురు మండలంలో క్లస్టర్ 1కు అంగన్‌వాడీ సూఫర్‌వైజర్‌గా పనిచేస్తు, ఇటీవల బదిలీ చేసినప్పటికి ఒక్క నెల తిరుగక మందే తిరిగి నెల్లికుదురు మండలానికి వచ్చి విధులు నిర్వహిస్తున్న మల్లీశ్వరీని మార్చాలని 1వ క్లస్టర్‌కు చెందిన అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...సుధీర్గకాలంగా ఇదే మండలం, ఇదే సెక్టర్‌లో విధులు నిర్వహిస్తుండటంతో తమపై వివిద రకాలుగా అజామా యిషీ చేస్తున్నారని, దీనితో తాము ఇబ్బందులను ఎదుర్కోంటున్నామని, అధికారులు స్పందించి వెంటనే బదిలీ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. లేనిచో తామంతా జిల్లా కార్యాలయం వద్ద ఆందోళన చేపడుతామని, ఈ క్రమంలో సిడిపిఓ తొర్రూరు. ఎంపిడిఓ నెల్లికుదురులకు పిర్యాదు చేస్తు వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ సోమలక్ష్మి, పద్మ, సునిత, వెంకటమ్మ, వీరలక్ష్మి, వసంత, కవితతోపాటు పలువురు పాల్గొన్నారు.

## బిసి లెక్క తేలితెనే న్యాయం

నర్సింహులపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త

బిసి లెక్క తేలితెనే బిసిలకు రావాల్సిన హాక్కుల్లో న్యాయం జరుగుతుందని సామాజికవేత్త పరికిపండ్ల అశోక్ అన్నారు. బుధవారం



మండల కేంద్రంలోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవస్థానం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన పద్మశాలి సంఘం ఆత్మీయ సమ్మేళనంలో ఆయన మాట్లాడుతూ....దేశవ్యాప్తంగా బిసి గణన చేయాలని కోటి ఉత్తరాలు ఉద్యమ కార్యచరణ చేపట్టామన్నారు. బిసిలు అందరూ ఐక్యంగా ఉండి నినాదాన్ని బలంగా వినిపించేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పద్మశాల సంఘం మండల అధ్యక్షులు బత్తుల రమేష్, జగదీశ్వర్, వెన్నం రాజు, కూరపాటి శ్రీను, కొండబత్తిని రవి, అనసూర్య, మేఖల మంజూల, ధనలక్ష్మి, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు దుస్తులు పంపిణీచేసిన ఎంపీటీసీ

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :

మండలంలోని శివునిపల్లి ఎంపీటీసీ బూర్ల లతా శంకర్ గ్రామంలోని క్రికెట్ క్రీడాకారులకు దుస్తులను క్రీడా వస్తువులను బుధవారం పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎంపీటీసీ మాట్లాడుతూ కడియం ఫౌండేషన్ సహకారంతో కడియం యువసేన ఆధ్వర్యంలో గురువారం నిర్వహించబోయే ఉమ్మడి వరంగల్ జిల్లాస్థాయి మెగా క్రికెట్ టోర్నమెంట్‌ను దృష్టిలో ఉంచుకుని గ్రామంలోని క్రీడాకారులకు దుస్తులను, క్రికెట్ బ్యాట్లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కడియం యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు ఎల్మకంటి నాగరాజు, శివునిపల్లి గ్రామ కడియం యువసేన అధ్యక్షులు బూర్ల రాజు, దశరథం, పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆటోయూనియన్ ఆర్ధికసాయం

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :

స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని పాముసూరు గ్రామానికిచెందిన బత్తిని ఎల్లగౌడ్ అనే ఆటోడ్రైవర్ అనారోగ్య కారణాలతో ఇటీవల మృతిచెందాడు.



మృతుడి కుటుంబం ఆర్థిక పరిస్థితి బాగాలేకపోవడంతో తోటి ఆటోడ్రైవర్లు శ్రీరాజా ఆటోయూనియన్ తరుపున బుధవారం రూ.10వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా గ్రామంలోని గ్రామపెద్దలు, ప్రజల వద్ద నాలుగు క్వింటాళ్ల బియ్యంసేకరించి మృతుడి కుటుంబానికి అందచేశారు. బత్తిని ఎల్లగౌడ్ కుటుంబానికి సహాయం అందించిన గ్రామ పెద్దలకు, గ్రామ ప్రజలకు కుటుంబానికి శ్రీరాజా ఆటోయూనియన్ సభునయలు ధన్యవాదాలు తెలిపారు. ఎల్లగౌడ్ కుటుంబానికి ఎల్లప్పుడు అండగా ఉంటామని యూనియన్ బాధ్యులు తెలిపారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ

దేవరుప్పుల, డిసెంబరు14 ప్రభాతవార్త :

రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ఆదేశాల మేరకు నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని సర్పంచ్ పోతిరెడ్డి బెల్లెనరెడ్డి తెలిపారు. మండలంలోని కడవెండి గ్రామంలో ఇటీవల ప్రైవేటు ఆస్పత్రిలో డబ్బులు వెచ్చించి చికిత్స చేసుకోగా అయని ఖర్చులలో సీఎం సహాయ నిధి నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదా రులకు ఇంటికి వెళ్లి అందచేయడం జరిగిందన్నారు. ఈసందర్భంగా సుగిగెల అంజయ్యకు రూ.55వేలు, నక్కరేణుక కొమరయ్యకు రూ.20వేలువిలవ గల చెక్కులను అందచేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో గ్రామపార్టీ అధ్యక్షులు తాటిపెల్లి మహేష్, ఉపసర్పంచ్ కాశబోయిన నాగేష్, దుబ్బాక రత్నాకర్‌రెడ్డి, నక్కరమేష్, సుడిగెల హనుమంతు, మునగాల లక్ష్మీనారాయణ, దొంటిక మహేష్, రఫీల్‌రెడ్డి, మహేష్, పెద్ది ఎల్లేశ్, అశోక్ పాల్గొన్నారు.

## సాగులో ఉన్న ప్రభుత్వ భూములను ఫారెస్ట్ శాఖకి ఎలా దారాదత్తం చేస్తారు : నర్సింహామూర్తి

వాజేడు ప్రభాతవార్త:

తెరాస పార్టీ భారాసగా రూపాంతరం చెందినప్పటికీ ఆదివాసీలకు ఎటువంటి భరోసా లేదని, ఇది బంజారాలకు మాత్రమే బరోసా ఇస్తోందని, ఏఎన్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు నర్సింహామూర్తి అన్నారు. ఆదివాసీ అస్థిత్వ పోరాట చైతన్య యాత్రలో భాగంగా వాజేడు మండలంలోని బుధవారం ఇప్పగూడెం, గుమ్మడి దొడ్డి గ్రామాలను సందర్శించారు. ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న ఆదివాసీల భూములను ప్రభుత్వం ఏవిధంగా అటవీ శాఖకు అప్పగించింది అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వలస గిరిజ నేతరుల కబ్జాలో చట్ట వ్యతిరేఖంగా ఉన్న వేలాది ఎకరాల ప్రభుత్వ భూములను ప్రభుత్వం అటవీ శాఖకు ఎందుకు అప్పగించదు అని ఆయన ప్రభుత్వాన్ని నిలదీశారు. 1/59, 1/70 చట్టాలను ఉల్లంఘించిన గిరిజనేతరులను తక్షణమే చట్ట ప్రకారం శిక్షించాలి అని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వ భూములను ఇతర అవసరాలకు తీసుకోవాలి అంటే పీసా గ్రామసభ తీర్మానాలు తప్పనిసరి అన్నారు. పీసా గ్రామసభ తీర్మానాలు లేకుండా కేవలం 2013 భూసేకరణ చట్టం ప్రకారం షెడ్యూల్డ్ ప్రాంతాల్లో భూసేకరణ చేయడం చట్ట విరుద్ధం అన్ని పేర్కొన్నారు. షెడ్యూల్డ్ ప్రాంత భూములుపైన ప్రభుత్వానికి ఎటువంటి హక్కు లేదు అని, షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ప్రభుత్వం కూడా గిరిజనేతరుడే అని ఆయన స్పష్టం చేశారు. అటవీశాఖ, రెవెన్యూ శాఖ అధికారులు ఈ ప్రాంతంలో అమ ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ ఆదివాసీ చట్టాలను ఉల్లంఘిస్తూ ఉన్నారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలు గ్రామాల ఆదివాసీలు, నాయకులు విజయ్, మహేష్, భవాని, శోభన్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## తప్పుడు ప్రచారాలను మానుకోవాలి

నర్సింహులపేట, డిసెంబర్ 14, ప్రభాతవార్త

తప్పుడు ప్రచారాలను మానుకోవాలని వైస్ఎంపిపి దేవేందర్‌నాయక్ అన్నారు. బుధవారం మండలంలోని కొమ్ములవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన



విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...గ్రామంలో అకేరుఎ ాగుపై నిర్మించిన ఆనకట్ట షెటర్లు పటిష్టంగా ఉన్నాయని, ఎవ్వరుకూడ షెటర్లు తీయలేదని ఇట్టి చెక్‌డ్యాం విషయంపై కాంగ్రేస్ నాయకులు తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలన్నారు. ఇసుక రవాణాకు బిఆర్ఎస్ నాయ కులకు ఏలాంటి సంబందం లేదన్నారు. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యానాయక్ చేస్తున్న అభివృద్దిని చూసి ఓర్వలేకనే ఇలా తప్పువు ప్రచారం చేస్తున్నారన్నారు. ఇలాంటి తప్పువు ప్రచారాలను మానుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాసరోజు వెంకటేశ్వర్లు, గ్రామశాఖ అధ్యక్షులు రామన్నగౌడ్, ఉప సర్పంచ్ లక్ష్మినారాయణ, వార్డు సభ్యులు జంపయ్య, రవి, పిఏసిఎస్ డైరెక్టర్ లక్ష్మయ్య పాల్గొన్నారు.

## సాంస్కృతిక పోటీల్లో సత్తాచాటిన జూనియర్ కాలేజీ విద్యార్థులు

స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :

కేయూ జాతీయ సేవాపథకం యువజనోత్సవాలలో భాగంగా



హన్మకొండలోని పింగిలి డిగ్రీ కళాశాలలో ఇటీవల సాంస్కృతిక పోటీలు నిర్వహించారు. ఇందులో భాగంగా స్టేషన్‌ఘన్‌పూర్ మండలంలోని శివునిపల్లి గ్రామంలోని గోలిరామలింగయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి ఎన్ఎస్ఎస్ వలంటీర్ పి.సాయిగణేష్ క్లాసికల్ డాన్స్‌లో ప్రథమ బహుమతి సాధించాడు. అదేవిధంగా గ్రూప్ డాన్స్‌లో కె.తేజశ్రీ ప్రథమ బహుమతి సాధించగా, రంగోలీలో బి.సునీత ద్వితీయ బహుమతిని సాధించారు. ఈసందర్భంగా బుధవారం జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.రాజిరెడ్డి, ఎన్ఎస్ఎస్‌పీవో జి.కమలాకర్, సిహెచ్.లావణ్య, ఉపాధ్యాయ సిబ్బంది బహుమతులు సాధించిన విద్యార్థులను అభినందించారు.

## ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

పాలకుర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త :

ప్రతీ ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఎంఎస్ ఫౌండేషన్ చైర్మన్ ముత్తినేని సత్యనారాయణ అన్నారు. బుధవారం మండలంలోని వావిలాల గ్రామంలో మూలమలుపుల వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న దృష్ట్యా నివారణ కొరకు ఎంఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ సత్యనారాయణ గ్రామపంచాయతీకి బారికేడ్లను అందించి రగామ సర్పంచ్ గంటపద్మ భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపా ధ్యాయులు దొంగరి సోమయ్య, దొంగరి మహేష్, జి.అజయ్, ఎం.సాగర్ పాల్గొన్నారు.

## గూడూరులో బిఎస్పీ రౌండ్ టేబుల్ సమావేశం

*గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

రిజర్వేషన్ల పెంపు విషయంలో కేంద్ర, రా ష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న కాలయాపనపై చరి ్ర చేందుకు బిఎస్పీ ఆధ్వర్యంలో బుధవారం గూడూరులో రౌండ్ టేబుల్ సమావేశం ఏర్పాటు చేసారు. పట్టణంలోని గొల్లగూడెం ప్రాంతంలో గల కురుమ సంఘ కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పలువురు కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్పీ నాయకులు మాట్లాడుతూ బిసిలకు 50శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, అగ్రవర్ణాలకు ఇడబ్ల్యుఎస్ అమలు చేస్తున్న కేంద్రం బిసిల కులగణన చేయకపోవడం విచారకరమన్నారు. బిసి క్రిమిలేయర్‌ను ఎత్తివేయాలని, ఆర్టికల్ 14 ప్రకారం ఆర్థిక సమాన ప్రాతిపదికన ఇడబ్ల్యుఎస్ కోటాలో బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా దామాషా ప్రకారం బహుజనులకు రిజర్వేషన్లు అమలు చేసే విధంగా పార్లమెంట్, అసెంబ్లీ ల్లో చట్టం చేయాలని, లేకుంటే బిఎస్పీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు. సమావేశ ప్రారంభానికి ముందు భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సమావేశంలో బిఎస్పీ జిల్లా, అసెంబ్లీ నియోజకవర్గ బాధ్యులు దార్ల శివరాజ్, దార ప్రసాదరావు, తోకల నాగరాజు,ఎంసిపిఐయు జిల్లా కార్యదర్శి నూకల ఉపేందర్‌లతో పాటు పలు బిసి కులసంఘాల నాయకులు బ్రహ్మచారి, ఉపేందర్, ముత్యం



## గంగారంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

*గంగారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

రాష్ట్ర కాంగ్రెస్‌పార్టీ వ్యూహకర్త సునిల్ కార్యాలయంపై సైబర్ క్రైం పోలీసులు దాడి చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ



ఆధ్వర్యంలో బుధవారం గంగారం మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. నల్లబ్యాడ్జీలు ధరించి నిరసనలో పాల్గొన్న నాయకులు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు లేకుండా పోలీసులు దాడులు చేయడం సరైంది కాదన్నారు. రాష్ట్ర పోలీసులు బిఆర్ఎస్ కార్యకర్తల్లా పని చేస్తున్నారని ఆరోపించారు. ప్రజల స్వేచ్ఛను, రాజకీయ హక్కులను పోలీసులు కాలరాస్తున్నారని, రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ పెనక పురుషోత్తం, ఎంపిపి సువర్ణపాక సరోజన, ధనసరి సారయ్య, జాడి వెంకటేశ్వర్లు, రాదరపు కొమురయ్య, భూక్య బాలు, సోలం బాబూరావు, జాడి సాంబయ్య, పోతయ్య, ఈసం నర్సక్క, రామస్వామి, కృష్ణస్వామి, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ చట్టాల అమలుకై పోరాటం

*గంగారం, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతంలో ఉన్న ఏజెన్సీ ప్రాంతాలలో ఏజెన్సీ చట్టాలను పాలకులు సక్రమంగా అమలు చేసే విధంగా ఉద్యమించేందుకు ఆదివాసీ సంఘాలు, ఆదివాసీలు సిద్ధం కావాలని తుడుందెబ్బ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బుర్క యాదగిరి కోరారు. గంగారం మండల కేంద్రంలో బుధవారం జరిగిన తుడుందెబ్బ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏజెన్సీ ్ర ప్రాంతాలలోని వలస గిరిజనేతరులు ఏజెన్సీ చట్టాలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ఆదివాసీలను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. చట్టాలను అమలు పరచడంలో పాలకులు, అధికారులు విఫలమవ ుతున్నారన్నారు. వారి నిర్లక్ష్యం కారణంగానే గిరిజనేతరులు 1/70, ఎల్‌టి ఆర్, వడ్డీ వ్యాపార నిషేధ చట్టాలను ఉల్లంఘించి అన్ని రకాలుగా స్థిరపడ తున్నారని ఆరోపించారు. ఆదివాసీల ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తూ అవమా నాలకు గురి చేస్తున్నారన్నారు. ఆదివాసీల ఐక్య ఉద్యమం కోసం ఈనెల 15న కొత్తగూడ మండల కేంద్రంలో నిర్వహించనున్న సన్నాహక సమావేశా నికి ఆదివాసీ సంఘాల నాయకులు, ఉద్యోగులు, మేధావులు, ప్రజాప్రతి నిధులు, పెసా మొబిలైజర్లు హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో సువర్ణపాక వెంకటరత్నం, ఈసం



## మహబూబాబాద్‌లో సిఎం దిష్టిబొమ్మ దగ్ధం

*మహబూబాబాద్, డిసెంబర్ 14,(ప్రభాతవార్త ప్రతినిధి)*

హైదరాబాద్‌లోని కాంగ్రెస్ వ్యూహకర్త సునిల్ కార్యాలయంపై పోలీసుల దాడులను నిరసిస్తూ యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం మహబూబాబాద్‌లో సిఎం కెసిఆర్ దిష్టిబొమ్మను దగ్ధం చేసారు. ఈమేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద చేపట్టిన ఆందోళన కార్యక్రమంలో భాగంగా నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ తీరుపై విరుచుకుపడ్డారు. ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా ఇష్టారాజ్యంగా దాడులకు పాల్పడుతూ ప్రజాస్వామ్య స్వేచ్ఛను హరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అహంకార, దౌర్జన్యపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారని, ప్రభుత్వానికి బుద్ధిచెప్పే రోజులు దగ్గరపడ్డాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు గంధసిరి శ్రవణ్, కార్యదర్శి జీలుగుల భాస్కర్, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు పోతరాజు రాజు, యూత్ టౌన్ అధ్యక్షుడు పుప్పాల కమలేందర్, కెకెసి అధ్యక్షుడు సలువాది దిలీప్, ఎస్టీసెల్ టౌన్ అధ్యక్షుడు నరేష్, యూత్ నాయకులు బల్లెం చంటి, భూక్య అనిల్, శ్రీను, సురేష్ పాల్గొన్నారు.

## ధరలకు అనుగుణంగా పెన్షన్లు పెంచాలి

*గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధర పెరుగుదలకు అనుగుణంగా ఆసరా పెన్షన్ల మొత్తాన్ని పెంచేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఎంఎస్‌పి రాష్ట్ర నాయకుడు పాశం సాంబయ్య డిమాండ్ చేసారు. మండలంలోని సీతానాగారం గ్రామంలో బుధవారం విహెచ్‌పిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆసరా లబ్దిదారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. దివ్యాంగుల పెన్షన్‌ను రూ.6వేలకు, ఇతర పెన్షన్లను రూ.3016లకు పెంచాలని కోరారు. దివ్యాంగులకు డబుల్‌బెడ్‌రూం ఇళ్లు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేసారు. ఈ సమావేశంలో విహెచ్‌పిఎస్ నాయకులు పలువురు పాల్గొన్నారు.

## జాతీయరహదారిపై కారు బోల్తా

*గూడూరు, డిసెంబర్ 14, ప్రభాతవార్త*

మండలంలోని 365 జాతీయ రహదారిపై ఉన్న రాళ్లవాగు వంతెన వద్ద ఓ కారు బోల్తా కొట్టిన సంఘటన బుధవారం ఉదయం జరిగింది. ఖమ్మం నుండి వరంగల్ వెళుతున్న కారు మండలంలోని మర్రిమిట్ట సమీపంలోని రాళ్లవాగు వంతెన వద్ద రెయిలింగ్‌ను ఢీకొని పక్కకు పల్టీ కొట్టింది. ఈ సంఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురికి స్వల్పగాయాలు కాగా వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స చేయించినట్లు ఆ ప్రాంత వాసులు తెలిపారు. వారు ప్రాణాపాయ స్థితి నుండి బయట పడడంతో ఊపిరి పీల్చుకున్నారు.






## భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలి

*పాలకుర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త :*

విష్ణువర్ధన్‌రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ గిరగాని హేమలత



కుమారస్వామి సద్గురు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సెలువోజు చంద్రమౌళి అన్నారు. బుధవారం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పుర్మ విష్ణువర్ధన్‌రెడ్డి ట్రిపుల్‌ఐటీలో బీటెక్ పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించి గోల్డ్‌మెడల్ అందుకోవడంతో గ్రామస్తులు సద్గురు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విష్ణువర్ధన్‌రెడ్డి జీవితంలో ఎన్నో విజయాలు అందుకొని దేశం గర్వపడేలా చేయాలని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి తోడ్పాటు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సద్గురు సేవా ఫౌండేషన్ బాధ్యురాలు హేమలతాదేవి, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు పోశాల వెంకన్న, దామోదర్ రమేష్, వెంకన్న, శ్రీనివాస్, రాజు, యాకస్వామి పాల్గొన్నారు.

## కబడ్డీ క్రీడాకారులను అభినందించిన సర్పంచ్ సారంగపాణి

*స్టేషన్‌ఘన్‌పూర్, డిసెంబరు14 ప్రభాతవార్త :*

మండలంలోని చాగల్లు గ్రామంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి కబడ్డీ క్రీడాకారుల ఎంపికలలో భాగంగా ఎంపికైన విద్యార్థులను జనగామ జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు చాగల్లు గ్రామసర్పంచ్ పోగుల సారంగపాణి అభినందించారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమంలో సారంగపాణి మాట్లాడుతూ ఈనెల 16,17,18,19 తేదీలలోజరగబోయే రాష్ట్రస్థాయి కబడ్డీ చాంపియన్ షిప్‌లో పాల్గొనే విద్యార్థులు పట్టుదలతో ఆడి జాతీయస్థాయిలో రాణించాలన్నారు. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అన్నెపు కుమార్, కోశాధికారి చింతకింది సుధాకర్, జఫర్‌గఢ్ మండల ప్రధాన కార్యదర్శి రాజు, పీఈటీలు, సఫీర్, రమేష్, అంజి, సీనియర్ క్రీడాకారులు మధుసూదన్, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షులు పొన్న రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## జనగామ గడ్డ బీసీలకు అడ్డా..

### -బీసీ విద్యార్థులకు భరోసా కల్పించేందుకే పోరుయాత్ర

### -బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర మహబూబాబాద్ జిల్లా నుంచి జనగామ జిల్లాకు బుధవారం సాయంత్రం చేరుకుంది. జనగామ బీసీ సంఘం జిల్లా కన్వీనర్ వేముల విద్యాసాగర్ ఆధ్వర్యంలో బుధవారం జనగామ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. బీసీ సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బీసీ జనాభా ప్రకారం విద్య, ఉద్యోగాలలో రిజర్వేషన్ల అమలు చేయాలని డిసెంబరు 2నుంచి జనవరి 8వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బీసీ విద్యార్థి, యువజనుల పోరుయాత్ర జనగామకు చేరుకోగా చౌరస్తాలో యాత్ర రథం నుంచి బీసీ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ





చదువుకోసం సామాజిక న్యాయసాధనకోసం బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో పాలమూరు నుంచి పట్నం వరకు 33జిల్లాల్లో 80నియోజకవర్గాల్లో డిసెంబరు 2న చేపట్టిన బీసీ విద్యార్థి యువజనుల పోరుయాత్ర ఈరోజు జనగామకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో చదువుకుంటున్న బీసీ విద్యార్థుల బతుకులకు చదువులకు భరోసా కల్పించేందుకు బీసీ విద్యార్థుల సంఘం యువజనుల పోరుయాత్ర ప్రారంభించిందని తెలిపారు. జనగామ గడ్డ బీసీలకు అడ్డా అని, జనగామలో అరవైశాతంకు పైగా బీసీ జనాభా ఉందన్నారు. రాష్ట్రంలో ఉన్న 12లక్షల మంది విద్యార్థులకు మూడున్నర సంవత్సరాలుగా రావాల్సిన ఫీజు రియంబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయాలని డిమాండ్‌చేశారు. పెరిగిన ధరలకు అనుగుణంగా స్కాలర్‌షిప్స్‌ను పెంచాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో జనగామ అభివృద్ధి కన్వీనర్ మంగళంపల్లి రాజు, లింగాలఘణపురం మండలం నవాబుపేట ఎంపీటీసీ తీగల సిద్దుగౌడ్ జనగామ జిల్లా బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

## సీఎంను కలిసిన 'మార్నేని'

ఐనవోలు,ప్రభాతవార్త

రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావును ఉమ్మడి వరంగల్ జిల్లా డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. న్యూఢిల్లీలో భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యాలయ ప్రారంబోత్సవం సందర్బంగా సీఎం కేసీఆర్‌ను డిసిసిబి చైర్మన్ మార్నేని రవీందర్‌రావు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ప్రజల మన్ననలు పొందిన విధంగా జాతీయ స్దాయిలో కూడా బిఆర్ఎస్ పొందాలని డిసిసిబి చైర్మన్ ఆకాంక్షించారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ, ఆర్ధిక సహాయం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఎలుబాక సరోజన అనారోగ్యంతో మరణించగా విషయం తెలుసుకున్న రెడ్డిపల్లి గ్రామ సర్పంచ్ పోతుల నర్సయ్య మృతురాలికి నివాళులు అర్పించి భర్త వెంకటయ్యను



పరామర్శించి 2వేల రూపాయల తక్షణ కర్తవ్యం కొరకు ఆర్ధిక సహాయం అందజేశారు. సర్పంచ్ వెంట వార్డ్ మెంబర్లు మాడ రవీందర్ రెడ్డి, రాజయ్య, వికలాంగుల మండల అధ్యక్షులు పైడిమల్ల శ్రీనివాస్, తాటిపాముల రాజు, ఎలుబాక రాజయ్య, ఎలుబాక సదానందం, ఎలుబాక తిరుపతి, ఎలుబాక మొగిళి, లింగయ్యలు ఉన్నారు.

## ఢిల్లీకి బయలుదేరిన బీఆర్ఎస్ నాయకులు

రఘునాథపల్లి, డిసెంబరు14 ప్రభాతవార్త :

టీఆర్ఎస్‌పార్టీ బీఆర్ఎస్‌ప ఆర్టీగా ఆవిర్భవించి దేశరాజధాని ఢిల్లీలో భారాస జాతీయ కార్యాలయాన్ని ప్రారంభించుకోనున్న శుభసందర్భంగా సీఎం బీఆర్ఎస్ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ ఢిల్లీలో చేసే రాజ శ్యామల యాగంతోపాటు కార్యాలయం బుధవారం ప్రారంభోత్సవంలో పాల్గొనేందుకు మంగళవారం రాత్రి ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యతో కలిసి రఘునాథపల్లి మండలపార్టీ అధ్యక్షుడు వారాల రమేష్ ఢిల్లీకి బయలుదేరారు. బయలుదేరిన వారిలో రైతుసమన్వయ సమితి మండల అధ్యక్షుడు గొరిగెరవి, జిల్లానాయకులు కావటి రాజయ్య ఉన్నారు.

**– బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంభోత్సవానికి హాజరైన ఓబులాపూర్ సర్పంచ్..:**

**జఫర్‌గడ్..:**

మండలంలోని ఓబులాపూర్ గ్రామ సర్పంచ్ గార్లపాటి నీరజరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు ఢిల్లీలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయ ప్రారంబోత్సవంలో పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డిని, అలాగే ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యను పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసినట్లు తెలిపారు.

## ఢిల్లీలో బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవానికి తరలిన నాయకులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త:

ఢిల్లీలో బుధవారం బిఆర్ఎస్ కార్యాలయం ప్రారంభోత్సవ వేడుకల్లో మానకొండూరు ఎమ్మెల్యే, రాష్ట్ర సాంస్కృతిక సారథి చైర్మన్ రసమయి బాలకిషన్, టిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జీవి రామకృష్ణారావు,



టిఆర్ఎస్ నాయకులు కేతిరెడ్డి దేవేందర్ రెడ్డి, ఉళ్ళేంగుల ఏకానందం, ఆత్మ కమిటి చైర్మన్ పాశం అశోక్ రెడ్డి, నాయిని వెంకట్ రెడ్డి, దుంద్ర రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్‌ను వెంటనే పూర్తిచేయాలి

### - రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :

ఓటరు దరఖాస్తుల డిజిటలైజేషన్ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలని రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్‌రాజ్ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుంచి ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ సంయుక్త ప్రధాన ఎన్నికల అధికారి టి.రవికిరణ్‌తో కలిసి జిల్లా కలెక్టర్లతో ఓటరు నమోదు, సవరణలకు సంబంధించిన ఫారం 6,7,8 ఆన్‌లైన్ డేటా ఎంట్రీ, ఓటరు జాబితా రూపకల్పన పై వీడియో సమావేశం నిర్వహించారు. ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో వచ్చిన దరఖాస్తులను డిజిటలైజేషన్ ప్రక్రియ వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రతీ జిల్లాలో నూతన ఓటరు నమోదు, ఓటరు జాబితా సవరణ కొరకు వచ్చిన దరఖాస్తులను డిసెంబర్ 26 లోపు పరిశీలించి డిస్పోజ్ చేయాలని, అర్హత కలిగిన ప్రతీ ఒక్కరికి ఓటు హక్కు కల్పించాలని ఆయన సూచించారు. ఎవరికైనా రెండు ప్రాంతాలలో ఓటరుగా నమోదు చేసుకున్న వివరాలను పరిశీలించి, అధికారులతో క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టి ఈఆర్‌ఓలు చర్య తీసుకోవాలని ఆయన సూచించారు. రాష్టంలో వచ్చే సంవత్సరంలో సార్వత్రిక ఎన్నికలు ఉన్నాయని, అధిక సంఖ్యలో ఓటరుగా నమోదు ప్రక్రియ జరిగే అవకాశం ఉందని, పకడ్భందీగా ఓటరు జాబితా సిద్దం చేస్తే ఎన్నికల సమయంలో ప్రక్రియ సజావుగా జరుగుతుందని ఆయన తెలిపారు. ఓటరు నమోదు సమయంలో ట్రాన్స్ జెండర్‌లు, సెక్స్ వర్కర్లు వివిధ ప్రత్యేక వర్గాలతో సమావేశాలు నిర్వహించామని, వారందరి పేర్లు ఓటరు జాబితాలో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన దివ్యాంగులందరికీ ఓటు హక్కు కల్పించాలని, పోలింగ్ కేంద్రాల వారీగా మ్యాపింగ్ చేయాలని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా వంద సంవత్సరాలు నిండిన ఓటర్ల సంఖ్య 6149 ఉందని, వివరాలను మరోసారి క్షేత్రస్థాయిలో ధృవీకరించాలని ఆయన సూచించారు. ఓటరు జాబితా పకడ్భందీగా రూపొందించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు ఆదేశించారు. అనంతరం జిల్లా పాలనాధికారి మాట్లాడుతూ జిల్లాలోని నియోజకవర్గాల వారీగా అర్హులైన వారందరూ ఓటరుగా నమోదు తప్పనిసరి కావాలని, జిల్లాలో 18 సంవత్సరాలు నిండిన వారందరిని ఓటరుగా నమోదు చేయాలన్నారు. డిసెంబర్ 15 లోగా నిర్మల్, ఖానాపూర్, ముధోల్ నియోజకవర్గాలకు సంబంధించిన ఫారం 6 దరఖాస్తులు పెండింగ్ లేకుండా ఈఆర్‌ఓ, ఏఈఆర్‌ఓకు సూచించారు. ఫారం 7,8లను నిశితంగా పరిశీలించి చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ వీడియో సమావేశంలో డిఆర్‌ఓ ఇంచార్జి లోకేష్, రెవెన్యూ డివిజినల్ అధికారులు స్రవంతి, రవికుమార్, సురేష్, తహసిల్దార్ సుభాష్ చందర్, డిటి రాకేష్ ఉన్నారు.



## భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలి

పాలకుర్తి, డిసెంబరు14 ప్రభాతవార్త :

విష్ణువర్ధన్‌రెడ్డి భవిష్యత్‌లో మరిన్ని విజయాలను సాధించి గ్రామానికి మంచి పేరు తేవాలని మల్లంపల్లి గ్రామ సర్పంచ్ గిరగాని హేమలత కుమారస్వామి సద్గురు సేవా ఫౌండేషన్ అధ్యక్షుడు డాక్టర్ సెలువోజు చంద్రమౌలి అన్నారు. బుధవారం మండలంలోని మల్లంపల్లి గ్రామానికి చెందిన పుర్మ విష్ణువర్ధన్‌రెడ్డి ట్రిపుల్‌ఐటీలో బీటెక్ పూర్తి చేసి అత్యధిక మార్కులు సాధించి గోల్డ్‌మెడల్ అందుకోవడంతో గ్రామస్థులు సద్గురు సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ విష్ణువర్ధన్‌రెడ్డి జీవితంలో ఎన్నో విజయాలు అందుకొని దేశం గర్వపడేలా చేయాలని అన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల భవిష్యత్‌ను దృష్టిలో ఉంచుకుని వారికి తోడ్పాటు అందించాలని అన్నారు.